## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం
# జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers
JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:44 | శుక్రవారం, సెప్టెంబర్ 6, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఈజ్ ఆఫ్ జస్టిస్ తో సత్వర న్యాయం






- సీఎం నారా చంద్రబాబు నాయుడు
- విశాఖలో ఏడీఆర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం
- మీడియేషన్, ఆర్బిట్రేషన్ తో వివాదాలకు వేగవంతమైన పరిష్కారం
- ప్రత్యామ్నాయ న్యాయ వ్యవస్థల ఆవశ్యకతను నొక్కి చెప్పిన ముఖ్యమంత్రి
- ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు కీలక ప్రసంగం
- టెక్నాలజీతో ఈజ్ ఆఫ్ జస్టిస్: వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్
- శ్రీకృష్ణుడు సమర్థవంతమైన మీడియేటర్: సీఎం వ్యాఖ్య
- పెట్టుబడుల నేపథ్యంలో వివాద పరిష్కారానికి కొత్త వ్యవస్థలు అవసరం

సాంకేతికతతో వేగవంతమైన న్యాయం సాధ్యం: చంద్రబాబు

ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం అందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ వ్యవస్థలో మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలే ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుందన్నారు. మీడియేషన్ అంశం భారత్ కు కొత్తకాదని తరాలుగా మనకు అందుబాటులో ఉందని తెలిపారు.

2లో..



# తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలి

- విద్యాశాఖకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నానని, స్వయంగా పర్యవేక్షిస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నానని సీఎం చెప్పారు.
- రాష్ట్రానికి నూతన విద్యా విధానం అవసరమని తెలిపారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను ప్రారంభించారు.
- ప్రైవేట్ స్కూల్స్ కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.
- ప్రతి సంవత్సరం 200 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపి, అక్కడి విద్యా విధానాలను అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు.
- టీచర్లు బాగా పని చేస్తే తాను కూడా రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నానని, తాను ఫామ్ హౌస్‌లో పడుకోనని, విద్యాభివృద్ధికి టీచర్లతో కలిసి కష్టపడతానని పేర్కొన్నారు.

2లో..

## తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తిపై కక్షిదారు దురుసు ప్రవర్తన



2లో

## భద్రాచలం లాడ్జిలో పురుగుల మందు తాగి.. బాలిక, యువకుడి ఆత్మహత్య!



2లో

భద్రాచలం: భద్రాచలంలోని ప్రైవేట్ లాడ్జిలో పురుగుల మందుతాగిన యువకుడితో పాటు బాలిక మృతిచెందడం కలకలం రేపింది.

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ అడుగులు

### డిప్యూటీ సీఎం భట్టి




- తెలంగాణ రాష్ట్రం మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వేగంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు.
- విద్యపై ప్రభుత్వం అసాధారణ పెట్టుబడులు పెడుతుందని, ఇది రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు.
- రాష్ట్ర విద్యార్థులకు ఉచితంగా ప్రపంచస్థాయి విద్య అందించడానికి 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఒక్కో పాఠశాలను 200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 104 పాఠశాలల నిర్మాణం ప్రారంభించినట్లు వివరించారు.

2లో

## ఏపీ అభివృద్ధికి సహకారం అందిస్తామన్న ప్రధాని



**పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై చర్చ**
**రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం కోరిన లోకేశ్**
**జీఎస్టీ సంస్కరణలకు కృతజ్ఞతలు**

ఏపీ మంత్రి నారా లోకేశ్, ప్రధాని నరేంద్ర మోదీతో ఢిల్లీలో భేటీ అయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో కేంద్ర సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై లోకేశ్ ప్రధానితో చర్చించారు.

మిగతాది 2లో

## ఈజ్ ఆఫ్ జస్టిస్ తో సత్వర న్యాయం

మొదటిపేజీ తరువాయి

పెరిగిపోతున్న వివాదాలు, కేసుల పరిష్కారానికి కొత్తగా కోర్టులు ఏర్పాటు చేయటంతో పాటు మీడియేషన్, ఆర్బిట్రేషన్ కు కొత్త వ్యవస్థలు రావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికీ చాలా మంది పౌరులు కేసులు దాఖలు చేసి కోర్టులకు వెళ్లటం అవమానంగా భావిస్తారని దీన్ని మీడియేషన్ ప్రక్రియ చక్కని పరిష్కారమని అన్నారు. దేశం అమలు చేస్తున్న సంస్కరణలు, కొత్త వ్యవస్థలు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వివాదాలు తగ్గించుకోవటమే ఆర్థిక వ్యవస్థకు కీలకం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దానికి అనుగుణంగా వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలను రూపోందించుకోవాల్సి ఉందన్నారు. ఈజ్ ఆఫ్ జస్టిస్ ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ–ఫైలింగ్, మొబైల్ అప్‌డేట్స్ లాంటి సాంకేతికతను అమలు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు. పురాణాల్లో శ్రీకృష్ణుడు ఓ సమర్ధవంతమైన మీడియేటర్ గా వ్యవహరించారని ముఖ్యమంత్రి అన్నారు. గతంలో మన పూర్వీకులు, గ్రామపెద్దలు సమర్ధంగా మీడియేషన్ ప్రక్రియను నిర్వహించేవారని తెలిపారు. ముఖ్యమంత్రి ఇంకా మాట్లాడుతూ.. " విశాఖపట్నంలో జ్యుడీషియల్, మధ్యవర్తిత్వ రంగాలపై చారిత్రాత్మక కాన్ఫరెన్స్ నిర్వహించటం సంతోషదాయకం. ప్రజాస్వామ్యంలో భారతీయ న్యాయవ్యవస్థ ఓ మూల స్తంభం. రాజ్యాంగపరమైన హక్కుల్ని, చట్టాన్ని కాపాడే అత్యంత కీలకమైన వ్యవస్థ. నిబద్ధతకు, నిష్పాక్షికతకు, పారదర్శకతకు పెట్టింది పేరు. కొన్ని సమయాల్లో కాస్త ఆలస్యమైనా న్యాయం దక్కుతుందనే నమ్మకం ప్రతీ పౌరుడికీ ఉంది. భారత్ అత్యంత వేగంగా సంస్కరణల్ని అమలు చేస్తోంది. గత ఏడాదిగా ఏపీలో వంద బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థలు తమ కార్యకలాపాలు ఏర్పాటు చేస్తున్నాయి. కంపెనీలు, వ్యవస్థలు వస్తున్న నేపథ్యంలో వివాదాల పరిష్కారానికి మీడియేషన్ లాంటి ప్రత్యామ్నాయ న్యాయ వ్యవస్థలు అందుబాటులోకి రావాలి. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ సిస్టం రావాలి. సులభంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు టెక్నాలజీని కూడా అందిపుచ్చుకోవాలి." అని అన్నారు.

**విశాఖలో ఏడీఆర్ ఎకో సిస్టం ఏర్పాటుకు సిద్ధం**

విశాఖలో ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ఎకో సిస్టం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

## మహా నిమజ్జనం.. సర్వం సిద్ధం



హైదరాబాద్: లంబోదరుడి నిమజ్జనోత్సవానికి నగరం ముస్తాబైంది. మహా నగరంలో గణేశ్ నిమజ్జనాన్ని అంగరంగవైభవంగా నిర్వహించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. రూ.54 కోట్లతో నగరవ్యాప్తంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో మౌలిక సదుపాయలు కల్పించింది. గణేశ్ ఉత్సవ సమితులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనం జరిగే హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ తోపాటు 20 ప్రధాన చెరువులు, 74 కృత్రిమ కొలనుల వద్ద ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే గ్రేటర్ పరిధిలో దాదాపు లక్షా 50 వేల విగ్రహాలు నిమజ్జనం కాగా.. రేపటి మహాక్రతువులో ఖైరతాబాద్,

బాలాపూర్ గణేశ్‌లతో సహా దాదాపు 50 వేలకుపైగా విగ్రహాలు నిమజ్జనం కానున్నాయి. ఇందుకోసం జీహెచ్ఎంసీ, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ సహా వివిధ శాఖలతో ప్రభుత్వం పక్కాగా ఏర్పాట్లు చేసింది. 15 వేల మంది సిబ్బందితో గణేశ్ నిమజ్జనానికి సిద్ధమైన బల్దియా... 134 క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు ఏర్పాటు చేసింది. హుస్సేన్ సాగర్ చుట్టూ నిమజ్జనం సాఫీగా, వేగంగా జరిగేలా 11 పెద్ద క్రేన్లతో సహా 40క్రేన్‌లను భక్తులకు అందుబాటులో ఉంచింది. ఎన్టీఆర్ మార్గ్ లోని క్రేన్ నెంబర్ 4 వద్ద ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం జరగనుండగా... ట్యాంక్ బండ్ వైపు ఏర్పాటు చేసిన క్రేన్ వద్ద బాలాపూర్ గణేశ్ నిమజ్జనం చేయనున్నారు. నగరవ్యాప్తంగా సుమారు 303 కిలోమీటర్ల మేర ఊరేగింపుగా గణనాథులు హుస్సేన్ సాగర్‌కు తరలిరానున్నారు. ఊరేగింపు దారిలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తుగానే 160 యాక్షన్ టీమ్‌లను సిద్ధం చేసిన జీహెచ్ఎంసీ... ఆ మార్గంలో దాదాపు 56,187 తాత్కాలిక లైట్లను అమర్చింది. మరోవైపు స్వచ్ఛతకు పెద్దపీట వేస్తూ ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేలా పెద్ద సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులను రంగంలోకి దింపింది. సుమారు 3 వేల మంది కార్మికులు వ్యర్థాల తొలగింపులో నిమగ్నమయ్యారు. 125 జేసీబీలు, 102 మినీ టిప్పర్ల ద్వారా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. అలాగే హైడ్రా, పర్యాటక శాఖల సమన్వయంతో హుస్సేన్ సాగర్‌లో 9 బోట్లు, 200 మంది గజ ఈతగాళ్లను కూడా సిద్ధం చేశారు. పోలీసు శాఖ సహకారంతో 13 కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి నిమజ్జానికి తరలివచ్చే భక్తులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చూసేలా ఏర్పాట్లు చేశారు.

హుస్సేన్ సాగర్ చుట్టూ నిమజ్జన ఏర్పాట్లను హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ వెంకట్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్‌లో పరిశీలించిన పొన్నం.. అంగరంగ వైభవంగా నిమజ్జనాలు జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో జీహెచ్ఎంసీ, పోలీసు శాఖలు అన్ని విభాగాలతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు పొన్నం వివరించారు. ఖైరతాబాద్, బాలాపూర్ గణనాథుల శోభాయాత్రలు సాఫీగా సాగేందురు ఊరేగింపు మార్గంలో రోడ్ల మరమ్మతులు పూర్తయ్యాయని, ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం వీలైనంత త్వరగా జరిగేలా చూస్తామని పొన్నం తెలిపారు.

## భద్రాచలం లాడ్జిలో పురుగుల మందు తాగి.. బాలిక, యువకుడి ఆత్మహత్య!

మొదటిపేజీ తరువాయి

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అశ్వాపురం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక, కుకునూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు గురువారం లాడ్జిలో బస చేశారు. శుక్రవారం ఉదయం వీరు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించగా యువకుడు మృతిచెందాడు. అనంతరం ఐసీయూలో చికిత్స పొందుతూ బాలిక చనిపోయింది.

యువకుడికి గతంలోనే వివాహం జరిగి ముగ్గురు పిల్లలు ఉన్నారు. బాలిక ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతోంది. వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం ఉన్నట్లు బంధువులు చెబుతున్నారు. ఈ కారణంగానే ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలి



మొదటిపేజీ తరువాయి

మాదాపూర్: విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని, తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. "ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం.

దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీచర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటికి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారు" అని రేవంత్ తెలిపారు.

"చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీచర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీచర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీచర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా"అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తిపై కక్షిదారు దురుసు ప్రవర్తన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రివ్యూ పిటిషన్‌లో తీర్పు వెలువరించట్లేదంటూ.. కోర్టు హాలులో న్యాయమూర్తి పట్ల కక్షిదారు దురుసుగా ప్రవర్తించిన సంఘటన గురువారం హైకోర్టులో చోటుచేసుకుంది. ఒక సివిల్ వివాదంపై అంబర్‌పేటకు చెందిన బి.చెన్నకృష్ణారెడ్డి హైకోర్టులో అప్పీలు దాఖలు చేసి స్టే పొందారు. 18 ఏళ్ల తరువాత దీనిపై విచారించిన జస్టిస్ నగేశ్ భీమపాక అప్పీలును కొట్టివేయగా, కక్షిదారు మరోసారి రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల చెన్నకృష్ణారెడ్డి.. అనుమతి లేకుండా నేరుగా న్యాయమూర్తి ఛాంబర్‌లోకి వెళ్లి 'అప్పీల్‌ను ఎలా కొట్టివేస్తారు, రివ్యూ పిటిషన్‌లో ఎందుకు తీర్పు ఇవ్వర'ని ప్రశ్నించారు. న్యాయమూర్తి ఛాంబర్‌లోకి కక్షిదారు రాకూడదని, కేసు గురించి మాట్లాడకూడదని జస్టిస్ నగేశ్ భీమపాక వారిస్తున్నా.. చెన్నకృష్ణారెడ్డి దురుసుగా వ్యవహరించారు. దీంతో న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. కేసును ఓపెన్ కోర్టులో వింటానని ఆయనను బయటికి పంపి గురువారం విచారణ చేపట్టారు. కేసును తనకు తానే వాదించుకుంటున్న చెన్నకృష్ణారెడ్డి రివ్యూ పిటిషన్‌లో ఎందుకు తీర్పు వెలువరించరంటూ న్యాయమూర్తినే ప్రశ్నించారు. తన రివ్యూ పిటిషన్‌లో ఉత్తర్వులు జారీ చేయాలంటూ బెదిరింపు ధోరణికి పాల్పడ్డారు. దీనిపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. కక్షిదారు వయసు రీత్యా దీన్ని కోర్టు ధిక్కరణగా పరిగణించడం లేదని, ఈ కేసు విచారణ నుంచి తాను వైదొలుగుతున్నానని ప్రకటించారు. ఈ ఫైలును ప్రధాన న్యాయమూర్తి ముందుంచాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

### 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు

# తెలంగాణ అడుగులు

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మోతిలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. యువ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడుతోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఐఎస్‌బీ విద్యార్థులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగంపై ఎవరూ ఊహించనిరీతిలో పెట్టుబడులు పెడుతుందని తెలిపారు. విద్యపై పెట్టుబడి రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడుతుందని ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని చెప్పారు.

రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను పూర్తి ఉచితంగా అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల పెట్టుబడితో ఒక్కో పాఠశాల నిర్మిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 104 పాఠశాలల నిర్మాణం ప్రారంభించినట్లు వివరించారు. విద్యార్థులు కళాశాల విద్య పూర్తి చేసుకొని బయటకు వెళ్లగానే ఉద్యోగం పొందేలా స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ రూపొందించి అమలు చేస్తున్నట్టు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ ఎలా ఉండాలి అనేది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి రూపొందిస్తామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం నేర్చుకోవడానికి ఇష్టపడతారని... రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఐఎస్‌బీలో 5 రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రూపొందించి అమలు చేయాలని నిర్వాహకులను డిప్యూటీ సీఎం కోరారు.

## నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు



వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్దంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు–చేసింది. నిమజ్జనం సమయం లో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు– చేసినట్టు చెప్పారు. ఆర్అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు–చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించు

కోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచననలు ముందుగానే చేశామని తెలిపారు. విగ్రహాలు అమ్మే దూల్ పేట్ లాంటి ప్రాంతాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు– చెప్పారు. ఈ సారి వినాయక నిమజ్జనాలకు పది వేల పైగా టస్కర్ వాహనాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పది లక్షల మంది భక్తులు నిమజ్జనంలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. శనివార ఉదయం ఆరు గంటలకు బడా గణేష్ శోభాయాత్ర స్టార్ట్ అవుతుందని తెలిపారు. నాలుగో నెంబర్ క్రేన్ వద్ద 12 గంటల వరకు నిమజ్జనం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. బడా గణేష్ నిమజ్జనం చూడటానికి వచ్చేవారు వ్యక్తిగత వాహనాలు కాకుండా ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్కే భవన్, ఖైరతాబాద్ ః÷ూ స్టేషన్ తదితర ప్రాంతాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు– చేసినట్లు– తెలిపారు.

వినాయక విగ్రహాలు వచ్చే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని.. భక్తులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్ బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తుందని తెలిపారు. ఆయా రూట్లో జనరల్ ట్రాఫిక్ అనుమతి ఉండదని చెప్పారు. ఇక సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యాటీ–÷–న, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్ బండ్ కు చేరుకుంటాయని చెప్పారు. టోలిచౌకీ, మెహిదీపట్నం నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుకుంటాయని అన్నారు. టప్పచబుత్ర, ఆసిఫ్ నగర్ నుంచి వచ్చే విగ్రహాలకు ఎంజే మార్కెట్లోకి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నట్లు– తెలిపారు సీపీ జోయల్ డేవిస్. సౌత్ ఈస్ట్ జోన్ కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్ గూడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపులు ఉంటాయని తెపారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, దరుశిఫా ప్రాంతాలలో ట్రాఫిక్ ను మళ్లించనున్నట్లు– చెప్పారు. ఇదిలావుంటే శుక్రవారం కూడా ఖైరతాబాద్ వద్ద భక్తుల రద్దీ కొనసాగింది. మహాగణపతి దర్శనం నిలిపివేసినప్పటికీ శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో గణనాథుడిని దూరం నుంచి చూసేందుకు నిర్వాహకులు అనుమతిస్తున్నారు. మరోవైపు శనివారం మహాగణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## ఎమ్మెల్యేలు కోరుకుంటే..

### మళ్లీ రేవంత్‌రెడ్డే సీఎం: మహేశ్‌కుమార్ గౌడ్




హైదరాబాద్: బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. " వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

# బీబీనగర్ మండలంలో యూరియా కొరతను నివారించాలి

- ఎకరాకు బస్తా చొప్పున వెంటనే సరఫరా చేయాలి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.05) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలంలో యూరియా కొరతను నివారించి ఎకరాకు బస్తా చొప్పున వెంటనే సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం రోజున బీబీనగర్ పిఏసిఎస్ కార్యదర్శి శివకు సిపిఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల యూరియా కొరత ఏర్పడ్డదని అన్నారు.మోడీ ప్రభుత్వం వ్యవసాయం గురించి గానీ,రైతుల గురించి గానీ ఆలోచన చేయట్లేదని అన్నారు.కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ వ్యవసాయాన్ని దివాలా తీయించి ,రైతులను మోసం చేస్తుందని అన్నారు. గత 10 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంతో కొట్లాడి మనకు కావలసిన యూరియాని తెప్పించే కాడ విఫలమైందని అన్నారు.వరి పంట ఎదుగుదలకు వినియోగించే యూరియా లేకపోవడం వల్ల రైతులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు.కొద్దిరోజులైతే వరి పంట పొట్టకొచ్చే దశకు చేరనుందని,ఈ లోపు కావలసిన యూరియాను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్,నాయకులు ఓవల్దాస్ హరికృష్ణ, ధరావత్ బాలు, మహేష్, హరిబాబు, జక్కుల లింగస్వామి, ఓవల్దాస్ శ్రావణ్, సత్తయ్య, గంగరపల్లి వెంకటేశం, నకిర్తి నరసింహ, బాలబోయిన రాజు,మూడవత్ ధర్మ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెదవేడు లో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం

రంగారెడ్డి జిల్లా షాబాద్ జనసముద్రం న్యూస్ (సెప్టెంబర్ 05)

ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం లో భాగంగా ఈ రోజు గర్భాలయం నిర్మాణ దాత దండు గణేష్ గారితో ప్రారంభించడం జరిగింది. అదే సందర్భంగా గ్రామ పేదలు అందరూ కలసి దండు గణేష్ గారిని





సన్మానించడం జరిగింది ఇందులో పాల్గొన పెదాలు చక్కటి దేవేందర్ రెడ్డి, చక్కటి బల్వంత్ రెడ్డి, చక్కటి రఘుపతి రెడ్డి, బండిని అశోక్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్, మల్లేష్ గౌడ్, నర్సింలు గౌడ్, కృష్ణయ్య గౌడ్, బాల్ రాజ్ గౌడ్, చాకలి కిష్టయ్య, చాకలి రాజు చక్కటి సుదర్శన్ రెడ్డి. గార్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నడం జరిగింది.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రిటైర్ ఉద్యోగి లక్షమల్ల వెంకటేశ్వర్లు వారి శ్రీమతి అన్నపూర్ణను సత్కరిస్తున్న దృశ్యం

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 6 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్



రవి నేటి సమాజంలో విలువలతో కూడిన విద్య అత్యవసరమని హుజూర్నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు అంకతి అప్పయ్య అన్నారు.స్థానిక ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. సమావేశానికి అసోసియేట్ అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంకతి అప్పయ్య మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సామాజిక స్పృహ కలిగించే విధంగా విద్య బోధించినప్పుడే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలు నెరవేరుతాయని అన్నారు. రాధాకృష్ణన్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎల్ వెంకటేశ్వర్లు, ఉసా రవికుమార్, తుమ్మ విజయ్ మేరీ, పొదిల తెరిసా, శంభుని రాధా దుర్గ, బెల్లంకొండ రామలక్ష్మి లను శాలువా మెమెంటోళ్లతో సత్కరించారు. సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగులు ఎంబి దేవదానం, రఘునాథ్, నారప్ప రాజు వెంకటేశ్వరరావు, ధర్మారి వెంకటేశ్వర్లు, మొహినొ దిన్, తాటి ప్రభాకర్ రెడ్డి, కెవిఎన్ మూర్తి, చంద్రయ్య, లక్ష్మయ్య, జక్కుల వెంకటేశ్వర్లు, వేముల వెంకటేశ్వర్లు, చెన్నా సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబి సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణి

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.05) జనసముద్రం న్యూస్ భువనగిరి:-



ప్రపంచ మానవాళికి మార్గ దర్శకులు హజరత్ మహమ్మద్ ముస్తఫా సల్లలాహు అలైహివ సల్లం జన్మదిన సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి ఎండీ



ఇస్తియాక్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రపంచం మానవాళికి మార్గ దర్శకులుప్రేమ,శాంతి సౌహార్దం,మానవతా విలువలను,బోధించిన ప్రవక్త మహమ్మద్ గారి అడుగు జాడల్లో యువత నడవాలని అన్నారు.అలాగే ఈ పవిత్ర దినం మన జీవితాల్లో శాంతి,ఐక్యత,సంతోషాలు నింపాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు,ఆబెద్ అలీ,అమర్ భాయ్ ఎండీ షానూర్,సయ్యద్ ఆమెర్ ఎండీ బబ్లు,ఎండీ వసీమ్ ఆదిల్,షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 5



మహబూబాబాద్ పట్టణ పరిధిలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించుకొను ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఈరోజు ఉదయం ఏడు గంటలకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదుగురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగినది .వీరిలో పొక్కుల సదానందం స్థానిక బాలికల కళాశాల ప్రిన్సిపల్ బందెల రాజు జెడ్ పి హెచ్ ఎస్ కేసముద్రం స్టేషన్ హెడ్మాస్టర్.తాళ్లపల్లి యాకమ్మ జడ్పీహెచ్ఎస్ పెనుగొండ ప్రముఖ కవి ,రచయిత్రి ఐలబోయిన సువర్ణ ఎంపీ పీ ఎస్ కంబాలపల్లి రాగం వీరభద్రం ఫిజికల్ డైరెక్టర్, జెడ్ పి హెచ్ ఎస్ కురవి ని.అదేవిధంగా ఎస్ జి టి గా పనిచేస్తూ స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందిన సజ్జనం వెంకటేశ్వర్లు ని ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశమునకు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ సలహాదారులు మైస నాగయ్య మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదటగా అధ్యాపక వృత్తిని చేపట్టి అంచెలంచెలుగా ఎదిగి భారత దేశ అత్యున్నత పదవి అయినా రాష్ట్రపతి పదవిని చేపట్టడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇప్పుడు మనం సన్మానించుకున్న ఈ ఉపాధ్యాయ మిత్రులు కూడా కడు పేదరికంలో జన్మించి ఎంతో కష్టపడి ఈ స్థాయికి ఇచ్చారు. వీరు కూడా తాము పనిచేస్తున్న పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు చేయూతనిస్తూ వారిని వృత్తిపదంలోకి తీసుకురావాలని ,ఆ రకమైన సేవలందించినప్పుడు మాత్రమే ఉపాధ్యాయ వృత్తి సార్ధకత అవుతుందని అన్నారు. ఇంకను ఈ కార్యక్రమంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, ముఖ్య సలహాదారులు మైసా శ్రీనివాసులు, పెద్ది వెంకన్న, పరమాత్మ చారి, కోట సుధాకర్, మధుసూదన రావు, రామకృష్ణారావు, నల్లు దేవేందర్ రెడ్డి ,బూర్ల ప్రభాకర్, మెద వెంకట్, దేవ్ సింగ్, కాసాని రమేష్, నరసింహారావు, శ్రీహరి, రాజన్న, వీరస్వామి, పగడయ్య, రాచకొండ ఉపేందర్, బిక్షం, రవీందర్, వీరేందర్, వెంకటేశ్వర్లు, సోమ రవి ,నాగరాజు, డోలి జగదీష్, బద్రు నాయక్ ,మల్లేష్, రాజు కుంజ రాంబాబు తదితరులు పాల్గొన్నారు....

# బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీలకు అపూర్వ స్పందన

- శ్రీరామోజు రాజ్ కుమార్, మండల బీసీ సంఘం అధ్యక్షులు

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5,



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంస్థాగతమైన గ్రామ కమిటీల ఏర్పాటులో చిగురుమామిడి మండలములో అన్ని గ్రామాలలో ప్రజల నుండి అనూహ్యమైన స్పందన వస్తుందని మండల అధ్యక్షుడు శ్రీ రామోజు రాజకుమార్ అన్నారు. సుందరగిరి గ్రామ శాఖ ఎన్నిక సందర్బంగా ఆయన మాట్లాడుతూ బీసీల హక్కుల పట్ల, రాజ్యాధికారం దక్కించుకోవాలనే తపన పట్ల బీసీ సమాజములో చైతన్య వచ్చిందని, ఇదే చైతన్యం, స్ఫూర్తి రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యాన్ని పెంచుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ లు అమలయ్యేంత వరకు బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. సుందరిగిరి గ్రామ శాఖ అధ్యక్షునిగా పెసరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జీల సంపత్, యూత్ అధ్యక్షులుగా గందె సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బొల్ల బత్తిని శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్ళపెల్లి తిరుపతి, మావురవు రాజు, చిట్టెంపెల్లి శ్రీనివాస్, పెసరి శ్రీనివాస్, కంది శ్రీనివాస్, తాళ్ల పెల్లి చిన్న చంద్రయ్య, గీరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం మూసివేత...

- చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ ఆర్జిత సేవలు రద్దు

జనసముద్రం న్యూస్ వేములవాడ సెప్టెంబర్ 5



సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం సంభవించనున్న చంద్రగ్రహణం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని తాత్కాలికంగా మూసివేయనున్నట్లు ఆలయ అధికారులు, అర్చకులు ప్రకటించారు.ఆదివారం ఉదయం మహానివేదన అనంతరం ఉదయం 11.30 గంటలకు ఆలయం మూసివేయబడుతుంది. తరువాతి రోజు, సోమవారం తెల్లవారు జామున 3.45 గంటలకు గ్రహణ మోక్షం అనంతరం ఆలయ సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాలు, ప్రాతఃకాల పూజలు నిర్వహించి భక్తుల దర్శనాలకు తిరిగి అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇక, ఈ రెండు రోజులపాటు భక్తుల ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. చంద్రగ్రహణం ఆదివారం రాత్రి 9.56 గంటలకు ప్రారంభమై సోమవారం 1.26 గంటలకు ముగియనుంది. సుమారు మూడున్నర గంటలపాటు కొనసాగే ఈ గ్రహణం సందర్భంగా శతభిష, పూర్వాభాద్ర నక్షత్రం, కుంభరాశి వారు గ్రహణాన్ని వీక్షించరాదని అర్చకులు సూచించారు.అలాగే, గ్రహణ మోక్ష అనంతరం దానాలు నిర్వహించాలనీ, పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఆలయ అర్చకులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# గణేష్ ఘాట్ ను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.05) జనసముద్రం న్యూస్



భువనగిరి పెద్దచెరువు వద్ద ఇటీవల నూతనంగా ఏర్పాటు చేయించిన గణేష్ ఘాట్ ను సందర్శించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.వినాయక నిమర్జనాలను పరిశీలించి నిమర్జాలు సజావుగా జరిగే టట్లు చూడాలని రెవెన్యూ,మున్సిపల్,పోలీస్ మరియు సంబంధిత అధికారులకు సూచనలు చేసారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత అగస్ట్ 28న అధికారులతో సందర్శించడం జరిగిందని,వారం రోజులలో ఒక ఘాట్ గా తయారుచేయడం జరిగిందని,గతంలో ఒక గుంత తీసి దాంట్లో నిమర్జనాలు చెసే వారని,నిమర్జనాలు సజావుగా జరిగే విదంగా రెండు భారి క్రేన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# కరీంనగర్:చల్మెడ మెడికల్ కాలేజీలో కలకలం

- మహిళల బాత్రూంల్లోకి చొరబడి దొంగతన యత్నం.. బుర్కా వేసుకొని వచ్చిన వ్యక్తి...

జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 5



కరీంనగర్ జిల్లా రూరల్ మండలం బొమ్మకల్ శివారులోని చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో శుక్రవారం ఉదయం ఉద్రిక్తత చోటు చేసుకుంది. మహిళల బాత్రూంలను టార్గెట్‌గా చేసుకొని దొంగలు చొరబడిన ఘటన కలకలం రేపింది.సాక్షుల వివరాల ప్రకారం %-% ఓ వ్యక్తి బుర్కా వేసుకొని మహిళతో పాటు బాత్రూంలోకి వెళ్లి, ఒక మహిళ మెడలో ఉన్న బంగారు చైన్‌ను దొంగిలించేందుకు ప్రయత్నించాడు. అయితే బాధితురాలు ప్రతిఘటించడంతో యత్నం విఫలమైంది. వెంటనే అక్కడికి చేరుకున్న మహిళ బంధువులు ఆ వ్యక్తిని పట్టుకొని చెప్పులతో దారుణంగా కొట్టి ఆసుపత్రి సెక్యూరిటీకి అప్పగించారు. సెక్యూరిటీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించగా, వారు వెంటనే అక్కడికి చేరుకొని అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం వారిని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో కాలేజీ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మహిళల బాత్రూంలలోకి పురుషులు బుర్కా వేసుకొని ప్రవేశించడం దొంగతనానికేనా? లేక అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించినదేనా? అన్నది తెలియాల్సింది.

# అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.05) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల కేంద్రంలో గోల్డెన్ బ్రదర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్ నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో గోలి జయ చంద్రారెడ్డి, సన్నీ బోయిన ప్రసాద్,కాసుల సత్యనారాయణ, మంగ అశోక్,పంజాల శ్రీనివాస్,రాలబండి వెంకటేష్ గౌడ్,లోకదాసు ఉప్పలయ్య, మంగలింగేష్, సోమ ముత్యాలు,నెల్లుట్ల సుధాకర్, ప్రవీణ్, బెండ ప్రవీణ్,టం టం రఘు,గోరుగంటి నరేష్, సామల వేణు, కట్ట ప్రభాకర్,శివయ్య,ఎండి మోయిన్,పొట్ట నవీన్,మస్తాన్,లక్ష్మణ్,ఎండి హాజీ,రవీందర్ రెడ్డి రామాంజనేయులు,కట్ట వినోద్,శివ,దేవరపల్లి శ్రీధర్,ఉప్పలంచి శ్రీకాంత్,తంతారపల్లి ప్రదీప్,మధు,వెలుగుల నరేందర్,సంజీవ,మహేష్,లక్ష్మణ్,బీబీనగర్ పట్టణ పెద్దలు,మహిళలు,గోల్డెన్ బ్రదర్స్,యూత్ సభ్యులు,వివిధ యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 05**

మహబూబాబాద్ పట్టణం లోని సర్వేపల్లి సెంటర్లో వారి విగ్రహానికి సర్వేపల్లి రాధాకృష్ణ కమిటీ పూలమాలాంకరణ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ టౌన్ సిఐ మహేందర్ రెడ్డి మరియు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మరియు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు బొడ్డు సుధాకర్ మాధవా చారి నాగయ్యతో పాటు ఉపాధ్యాయులు గుడిబోయిన ప్రసాదరావు, కళ్లెం వీరారెడ్డి,కొలిశెట్టి నాగేశ్వరరావు, షేక్ అలీ,సతీష్, నీలం శ్రీనివాస్, ఉప్పలయ్య, గుడి బోయిన మాధవరావు గుంటి శ్రీధర్, కందగట్ల గోవర్ధన్, రాము, వార్డ్ ఆఫీసర్ మరియు గాదె రుక్మారెడ్డి



మెమోరియల్ హై విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని, బాధ్యతాయుతమైనదని అభిప్రాయపడ్డారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉన్నతమైన ఆశయాలను సాధించడంలో ఉపాధ్యాయులందరూ కృషి చేస్తారని కోరుతూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ రాజకీయ నేపథ్యం లేకుండా కూడా రాధాకృష్ణన్ ఉన్నతవిద్యా రంగానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. అనేక రుగ్మతలకు ఉపాధ్యాయ వృత్తి సమాధానం చెప్పగలదని అన్నారు. కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ రాధాకృష్ణన్ విద్యా కమిషన్ ద్వారానే ఉన్నత విద్య అందరికీ అందుబాటులోకి వచ్చిందని, స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థి లోకాన్ని సరైన దిశలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులైన మాపై ఉందని తెలిపారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుని స్థానం ఉన్నతమైనదని దానిని ఎవరూ భర్తీ చేయలేరని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా రోబోటిక్స్ వంటి సాంకేతికతలు ఎన్ని వచ్చినా తరగతి బయట విద్యార్థుల మనసులను తట్టి లేపి వారిని ముందుకు నడిపించగలిగే సామర్థ్యం కేవలం ఉపాధ్యాయులకే సాధ్యమని అన్నారు

## జీఎస్టీ పన్నుల భారం తగ్గింపు పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు

**జనసముద్రం పవర్, హుజురాబాద్**
**సెప్టెంబర్ 05**

నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల బిజెపి శ్రేణులు సంబరాలు చేపట్టారు. జిల్లావ్యాప్తంగా ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాలు చేపట్టి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. హుజురాబాద్ బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన ప్రధాని మోదీ చిత్రపట పాలాభిషేకం కార్యక్రమానికి



బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు. దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని, పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

- **1500వ మిలాద్-ఉన్-నబీ,**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**

మహబూబాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డు బేతోలు గ్రామంలో ప్రపంచానికి శాంతి సందేశాన్ని బోధించిన హజ్రత్ మహమ్మద్ ప్రవక్త (స.ఆ. సం)1447వ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ప్రతి ఏట జరుపుకునే పూర్వదిన ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ, భక్తి ప్రపత్తులతో ఈ పవిత్రమైన పండుగను ఆనందంగా జరుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త



గారి జన్మదిన సందర్భంగా ముస్లిం మత పెద్ద షేక్ యూసుఫ్ మాట్లాడుతూ ఒక్క విగ్రహము లేదు. ఒక చిత్రపటం లేదు. ఆయన గతించి 1500 ఏండ్లు గడిచిపోయిన ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్న హృదయాల విజేత మహమ్మద్ ప్రవక్త అని కొనియాడారు. అలాగే ప్రేమ. సహనం. శాంతి. సామరస్యాలను. ప్రవక్త బోధనలకు అనుగుణంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ప్రబోధించిన మార్గంలో గమనం కొనసాగిస్తూ అందరూ సుఖశాంతులతో వారి వారి జీవితాన్ని గడపాలని కోరుకున్నారు శుభవేళ ముస్లింలు శుక్రవారం మిఠాయి. పాయసం. స్వీట్లు. పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మౌలానా ఆబిద్. షేక్ మైనోద్దీన్. షేక్ ఖాదర్ బాబా. షేక్ ఇమ్రాన్. షేక్ హైమద్. షేక్ ఇమామ్. షేక్ యాకుపాషా. షేక్ రియాజ్. షేక్ హన్ను. షేక్ షరీఫ్. షేక్ మహమూద్.

## భక్తిశ్రద్ధలతో బిజిగిర్ షరీఫ్ దర్గా వద్ద మీలాదున్ నబీ పండుగ వేడుకలు...

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా**
**జమ్మికుంట సెప్టెంబర్ 5**

మహ్మద్ ప్రవక్త(స.అ.సం) రబీ ఉల్ అవ్వల్ మాసం 12వ తేదీ (క్రీ.శ.571) మక్కాలో జన్మించారు. మీలాద్ అంటే జన్మదినం. నబి అంటే ప్రవక్త. మీలాద్-ఉన్-నబి అంటే ప్రవక్త జన్మదినం. ముస్లీములు సంప్రాదాయబద్దంగా మిలాదున్ నబిని వేడుకలను బిజిగిర్ షరీఫ్ దర్గా వద్ద శుక్రవారం రోజున జరుపుకున్నారు. ముస్లిం మత గురువు మౌలానా యాసీన్ గారు ప్రత్యేక ప్రార్థనలు చేసినారు.దర్గా భక్తుడు న్యామతుల్లా నిజమీ దర్గా భక్తులకు మిఠాయిలు పంచినారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ మానవాళిని



వక్రమార్గం నుండి సన్మార్గం వైపు నడిపించడానికి అల్లాహ్ ఆయా కాలాలలో ఆయా ప్రాంతాలలో లక్షకు పైగా ప్రవక్తలను అవతరింపచేశాడన్నది ఇమాన్ (విశ్వాసం) గల ప్రతి ముసల్మాన్ విశ్వాసం. కాని ప్రళయాంతం వరకు మానవాళికి సన్మా ర్గం చూపడానికి అల్లాహ్ అనుజ్ఞను శిరసావహించి విధేయులుగా జీవించే మార్గాన్ని భోదించడానికి అల్లాహ్ పంపిన అంతిమ ప్రవక్త మహ్మద్ ప్రవక్త(సల్లల్లాహ్ అలైహివసల్లం). ఇస్లాం బోధనలు ఆచరణీయం, సర్వదా ఆమోదయోగ్యం, మానవాళి మనుగడకు మహోన్నత జీవనవిధానం బోధించిన మహ్మద్ ప్రవక్త(సల్లల్లాహ్ అలైహివసల్లం) జన్మదిన వేడుకలే మిలాదున్ నబి సంబరాలు అని చెప్పినారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్,దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అబ్బాస్,సర్వర్,తాజ్ తదితరులు పాల్గొన్నారు

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు 25 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం.

- **విదేశీ విద్య పేరుతో కేవలం కొద్ది మందికే నిధులు మళ్లించవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి.**

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**
**బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

తెలంగాణబ్రాహ్మణ సంక్షేమ పరిష త్ కు తక్షణ సహాయనిధులు 25 కోట్ల రూపాయ లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ఐటీ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు రామా వజ్జల. రవి కుమార్ శర్మ రాష్ట్ర కార్యదర్శి బి. రామా చార్యులు చెలియ జేశారు. గత ప్రభుత్వంలో పైర వీలు చేసిన వారికి రుణాలు మంజూరు చేసినట్లు కాకుండా అర్హు లైన బ్రాహ్మణ సమాజానికి ఆర్థిక సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని మధ్య



తరగతికి చెందిన బ్రాహ్మ ణులు కోరుతు న్నారు. మధ్యతరగతికి చెంది పూట గడవని బ్రాహ్మణ వర్గాలు అధికంగా ఉండగా వీళ్లకు అందాల్సిన ఆర్థిక సహాయం ఇందుకు విరుద్ధంగా కొందరు పైరవీకారులకు మేలు చేకూరేవిధంగా గతంలో పథకాలు రూపొందించ బడ్డాయనే సందేహాలను బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ద్వారా రుణాలు అందని అనేకమంది గతంలోని విమర్శలు చేశారు. కనీసం ఇప్పుడైనా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నిధులు అర్హులైన అధిక శాతం బ్రాహ్మణులకు సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు బ్రాహ్మణ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నిధులు సక్రమ పద్ధతిలో వినియోగం జరిగే విధంగా వెంటనే బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కార్యవర్గాన్ని అన్ని జిల్లాల బ్రాహ్మణ సంఘాల వారితో వెంటనే నియమించాలని బ్రాహ్మణ సమాజం రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది.

## రిటైర్డ్ టీచర్స్ ని సన్మానించిన వయోవృద్ధుల సంఘం

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(సెప్టెంబర్.05) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ హెడ్మాస్టర్ ఆంజనేయ శర్మ,తూపెల్లి సత్తిరెడ్డి, సత్యనారాయణ, వెంకటేశం, ఆరోగ్యమ్మ లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండారు ఆగమయ్యగౌడ్,బొర్రా లింగారెడ్డి,బండల ప్రసాద్,గోలకొండ ధర్మయ్య,సామ మల్లారెడ్డి,బుచ్చిరెడ్డి,పుల్గం బుచ్చిరెడ్డి,మంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దెముల్ లో ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు

- **ముస్లిం సోదరుల అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్**
**(సెప్టెంబర్ 6)**



పెద్దేముల్ మండల కేంద్రంలో ముస్లిం సోదరులు ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలను భక్తి ప్రపత్తులతో జరుపుకున్నారు. శుక్రవారం నాడు మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయితీ ఆవరణలో ముస్లిం సోదరులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కుల మతాలకు అతితంగా అన్నదాన కార్యక్రమంలో పెద్దలు, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ ఎండీ రియాజ్,షిబ్లి,హాజీ బాబా (ఎస్%డ%ఎస్ మినరల్స్),గఫార్ ఖాన్,పాషా,జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో కోతుల బీభత్సం

- **ప్రజల్లో తీవ్ర భయం అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ సెప్టెంబర్ 05**



హుజురాబాద్ పట్టణంలోని పోచమ్మవాడ లో కోతుల బీభత్సం మళ్లీ ప్రదర్శన ఇచ్చింది. తాళ్లపల్లి సారయ్య అనే వ్యక్తిపై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఘటన స్థానికుల్లో భయాందోళనకు గురిచేసింది. గతంలో కూడా ఇలాంటి దాడులు అనేకసార్లు జరిగి పలువురు గాయపడ్డారు, కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. అయినప్పటికీ అధికార యంత్రాంగం ఇప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. ప్రతి రోజు కోతుల భయం మధ్యనే జీవించాల్సి వస్తోంది. పిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు అని స్థానికులు వేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బీభత్సాన్ని అరికట్టే చర్యలు వెంటనే తీసుకోవాలని హుజురాబాద్ ప్రజలు గళమెత్తుతున్నారు.

## రికార్డు స్థాయి ధర పలికిన గణపతి లడ్డు

- **2 లక్షల 55 వేలకు లడ్డును కైవసం చేసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్**
**(సెప్టెంబర్ 6)**





పెద్దేముల్ మండల కేంద్రం లోని ప్యాట్ల శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. నవరాత్రులు ఘనంగా పూజలందుకున్న ఘననాథుడు శోభాయాత్రలో భాగంగా భజన కార్యక్రమాలు,చిన్నారుల కోలాటల నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం గాంధీచౌక్ ప్రాంగణంలో వినాయకుడి లడ్డు వీరాంజనేయ ఉత్సవ కమిటీ సభ్యులు వెల%శీ% వేశారు. హోరాహోరీగా సాగిన పోరులో పెద్దేముల్ చరిత్రలో రికార్డు స్థాయిలో లడ్డును టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్ 2 లక్షల 55 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. లడ్డును కైవసం చేసుకోవడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమములో కోట్‌పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి, జితేందర్ రెడ్డి,నరేష్ రెడ్డి, రుద్రారం మహిపాల్ రెడ్డి,చిట్టెపు రాఘవేందర్ రెడ్డి, బంగ్లా లాల్ రెడ్డి,కందనెల్లి శోభారాణి,న్యాయవాది యెల్లారెడ్డి,పెండ్యాల ప్రవీణ్ కుమార్,విద్యాసాగర్,అనంత కోటి సెక్రటరీ లాలప్ప,శ్రీనివాస్ రెడ్డి,శేఖర్,రవికిరణ్ తధీతరులు పాల్గొన్నారు.

## మార్చాలలో ఘనంగా "మిలద్ ఉన్ నబీ" వేడుకలు...

- **మహమ్మద్ ప్రవక్త ప్రవచించిన సూత్రాలను పాటించాలి...**
- **ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో నడవాలి...**



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**

మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని శుక్రవారం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ ముస్లీంలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మస్జిద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించడంతో పాటు శాంతి యాత్రలు చేపట్టారు. చిన్నాపెద్దా అనే తేడాలేకుండా సాంప్రదాయ వస్త్రధారణతో శాంతియాత్రల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత బోధకుడు మొహమ్మద్ అక్రమొద్దీన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను సోదరభావాన్ని బోధించారని గుర్తు చేశారు. వారి మార్గంలో పయనిస్తూ ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్థించాలని సూచించారు. మహమ్మాద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ వారి బోధనలు సార్థకం చేయాలని కోరారు. మజీద్‌లలో చిన్నారులు, పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ మహ్మద్ ప్రవక్తను స్మరించుకున్నారు. సర్వమతాల సారాంశం ఒక్కటేనని, సమాజంలో హిందూ ముస్లిం భాయ్ భాయ్‌గా జీవనం కొనసాగిస్తూ గంగా జమునా తెహజీబ్‌ను కాపాడుకో

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ....

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ సంవత్సరం సెప్టెంబర్ ఈనెల 22 నుంచి వచ్చే నెల అక్టోబర్ 4 వైభవంగా నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సంబంధించిన కరపత్రాన్ని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు అధ్యక్షతన ఆవిష్కరణ



కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నం అని ఈ సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల సభ్యులతో కలిసి ఘనంగా ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సంఘం పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి లు గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్ కూమార్, కోశాధికారి లు పోల గిరిబాబు వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్ ఆర

# గంగమ్మ ఒడికి గణనాథుడు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (సెప్టెంబర్ 6)**



నాగులపల్లి గ్రామం లో శ్రీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడు నవరాత్రులు ఘనంగా పూజలందుకున్నాడు. గురువారం నాడు నిమర్జన శోభాయాత్ర యువకుల నృత్యాల నడుమ కన్నుల పండుగగా సాగింది. అనంతర%శీ% కమిటీ సభ్యులు లడ్డును వెల%శీ% వేశారు. గ్రామానికి చెందిన సాయికుమార్ రెడ్డి 25000 రూపాయలకు వెలం పాటలో లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం వినాయకుడిని ప్రత్యేక వాహనంలో తిసుకెల్లి శ్రీశైలం రిజర్వాయర్‌లో నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, సాయికుమార్ రెడ్డి,కొండల్ రెడ్డి,బిక్షపతి,అనిల్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల మధ్యతరగతి ప్రజల అభివృద్ధి మోదీ లక్ష్యం-ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.05) జనసముద్రం న్యూస్**

పీర్జాదిగూడ కార్పోరేషన్ బీజేపీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నరేంద్ర మోదీకి పాలాభిషేకం చేసిన బిజెపి మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఎర్రకోట బురుజులపై చెప్పిన మాటను నిలబెట్టుకున్న మన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపిన ఏనుగు సుదర్శన్ రెడ్డి. కొత్త జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలందరికీ మరింత లాభం. 1)పాలు,మందులు,విద్యా వస్తువులు %-% 0% జీఎస్టీ, 2)ట్రాక్టర్లు, ఇరిగేషన్ పరికరాలు %-% 5% జీఎస్టీ మాత్రమే, 3)బైక్‌లు,కార్లు,ఆటోలు %-% 28% నుంచి 18% తగ్గింపు, 4) ఎమ్ ఎస్ ఎం ఇ లు





మరియు స్టార్టప్స్‌కి %-% సులభ రిజిస్ట్రేషన్ మరియు వేగవంతమైన రిఫండ్లు,రైతు నుండి విద్యార్థి వరకు,వ్యాపారి నుండి వినియోగదారు వరకు,అందరికీ ఊరట ఇచ్చే సంస్కరణలు!. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏనుగు సుదర్శన్ రెడ్డి (వైయస్సార్) మాట్లాడుతూ ఇది రైతు నుండి విద్యార్థి వరకు,వ్యాపారి నుండి వినియోగదారు వరకు,అందరికీ ఊరట ఇచ్చే సంస్కరణలు,కేవలం పన్ను సంస్కరణ కాదు. వికసిత భారత్ కోసం బలమైన అడుగు. అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువమోర్చా అధ్యక్షులు పవన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప్,జిల్లా అధికార ప్రతినిధి జైపాల్ రెడ్డి,సుజాత,సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి,సుధాకర్ చారి,శశి,ప్రధాన కార్యదర్శి బాల రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు....

- ఆగ్రో రైతు సేవా కేంద్రం వద్ద రైతులు బారులు.

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**




యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా లో గల ఆగ్రో రైతు సేవా కేంద్రం వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరారు. ఒక్క రైతుకు రెండు బస్తాలు మాత్రమే నిబంధన దానికి తోడు ఆన్ లైన్ లో నమోదు కోసం సర్వర్ మోరయంచడం, రైతుల ఫింగర్ ప్రింట్ కోసం కొంత జాప్యంతో యూరియా కోసం రోజంతా వెచీ చూడడం సారి పొతుంది అని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు రైతుల సమస్యను దృష్టిలో పెట్టుకొని యూరియా కోరత ను తీర్చాలని మిగతా వ్యవసాయ పనులు కుంటు పడుతున్నాయి అని ఓంటరి రైత పరిస్థితి ఘోరంగా ఉంది అని పశువులను మెపడం,ఇతర వ్యవసాయ పనులకు భగంగ యూరియా కోసం ఎదురుచూపులు తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అంటున్నారు. గతంలో ఎన్నడు లేని యూరియా కోరత ఎంటి అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా మహిళా రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు, ఉదయం నుంచి యూరియా కోసం ఇంటి వద్ద పనులు వదిలి వచ్చాం అని తెలిపారు. అధక సాగా, దళారులు కృత్రిమ కొరత ఎమైనా సృష్టించిన సమస్య అని విజిలెన్స్, ప్రత్యేక సిబ్బంది తో దా

# విఘ్నేశ్వరుని దర్శించుకున్న చింతల సుదర్శన్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.05) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు మెట్టు దగ్గర ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీబీనగర్ మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డ్ సభ్యులు కౌడే సురేష్,రాజమల్లేష్,రామారావు,రమేష్,శ్రీకాంత్,వంశీ,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై నిర్లక్ష్యం



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపెల్లి కి చెందిన మొగుళ్ల లక్ష్మి భర్త ఎల్లయ్య గార్లకు ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతలోనే మంజూరు అవ్వడం జరిగింది ఇల్లు మంజూరై నాలుగు నెలలు గడిచిన పట్టించుకునే నాధుడే లేడు ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకోగా ఇందిరమ్మ లిస్టులోసీరియల్ నెంబర్. 3



| No. | Name of the GP | Application ID | Applicant Name | Husband Name | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | Gollapally | 202104/760737 | Agulla Ganga | Suresh | BC | 416093491387 | 9963538809 | Own | BPL | Eligible |
| 2 | Gollapally | 202104/1159950 | Chinthala Sravani | Rakesh | SC | 997879121782 | 9502964048 | Rent | BPL | Eligible |
| 3 | Gollapally | 202104/631275 | Mogula Laxmi | Yellaiah | Bc | 826364901705 | 9000356132 | Rent | BPL | Eligible |
| 4 | Gollapally | 202104/4067113 | Cheerla Venkatesham | Venkati | Bc | 568861016098 | 7680989093 | Own | BPL | Eligible |
| [illegible] | Gollapally | 202104/5119950 | Marvadi kalavva | Narsaiah | Sc | 310503116544 | 9959011354 | Own | BPL | Eligible |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | Ralamallaiah | Sc | 419698999972 | 9951757287 | Own | BPL | Eligible |

అప్లికేషన్ ఐడి నెంబర్ 202104/631275 సీరియల్ నెంబర్ ద్వారా మంజూరు అయింది ప్రోస్టింగ్ వచ్చింది మేము ఇల్లు కట్టుకుంటామని గ్రామ కార్యదర్శిని అడగగా నీ పేరు రాలేదంటూ తప్పుదోవ పట్టిస్తున్నాడు 2 నెలల క్రితం కలెక్టర్ దగ్గర ప్రజావాణిలో కూడా దరఖాస్తు చేశారు ఇందిరమ్మ ఇళ్లకు మేము అర్హులమేనని మొగుల లక్ష్మి భర్త ఎల్లయ్య కలెక్టర్ ఆఫీసు మరియు గ్రామపంచాయతీ చుట్టూతిరిగి తిరిగి అలసిపోయారు ఎక్కడ వ్యవసాయం భూమి కూడా లేదు మాకు ఉండడానికి ఇల్లు కూడా లేదు పూరి గుడిసెలేనే మా కొడుకు నేను నా భర్త ఉంటున్నామని అధికారులు ఎన్నిసార్లు వేడుకున్న పట్టించుకోవడం లేదంటూ తను ఆవేదన వేక్తం చేస్తుంద్ది ఇప్పటికైనా అధికారులు తనను గుర్తిచ్చి తనకు ఇల్లు కట్టుకునెల అవకాశం ఇవ్వాలని కలెక్టర్ గారిని వెంటనే సెక్రటరీ గారిపై చర్య తీసుకొని తనకు న్యాయం చేయాలంటూవేడుకుంటుంది

# ట్రాక్టర్ నడిపిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- మహాశక్తి ఆలయంలో గణేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్
- కరీంనగర్ లో ప్రారంభమైన గణేశ్ నిమజ్జనం



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 5**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ట్రాక్టర్ నడిపారు. కరీంనగర్ లో శుక్రవారం రోజు గణేశ్ నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో మహాశక్తి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో బండి సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి బండి సంజయ్ స్వయంగా గణేశ్ విగ్రహాన్ని ట్రాక్టర్ లో ప్రతిష్ఠించారు. ఆ వెంటనే బండి సంజయ్ ట్రాక్టర్ ఎక్కి కొద్ది దూరం డ్రైవింగ్ చేశారు. మరోవైపు కరీంనగర్ లో ఘనంగా గణేశ్ నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. అందులో భాగంగా శుక్రవారం రోజు సాయంత్రం బండి సంజయ్ టవర్ సర్కిల్ వద్దకు రానున్నారు. రాత్రి పొద్దుపోయే వరకు నిమజ్జనోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

# హుజూరాబాద్ లో యూరియా కోసం రైతుల తండ్లాట

**జనసముద్రం న్యూస్, హుజూరాబాద్ సెప్టెంబర్5**

రోజు రోజుకి రైతులకి యూరియా కష్టాలు తీవ్రమవుతున్నాయి. గత రెండు వారాలుగా యూరియా రాకపోవడంతో పండుగ రోజు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద శుక్రవారం రైతులు, మహిళా రైతులు తెల్లవారుజామున బారులు తీరారు. ఈ సందర్భంగా రైతులు



మాట్లాడుతూ.. వేసిన పంటలు చేతికందుతాయో లేవోనని రైతులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరిపడా పంపిణీ చేయలేదని చివరి దశలో ఎరువులు వేసే టైం వచ్చినప్పటికీ అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. లైన్లో నిల్చుకోలేక ఇబ్బంది పడిన ఓ రైతు క్యూ లైన్ లో చాప వేసుకుని కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్నాడు. అధికారులు చొరవ తీసుకొని రైతులకు సరిపడా ఎరువులు అందచేయకపోతే రైతులు నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్లాక్ చేసిన యూరియాను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

# కాచాపూర్ శివారులో అక్రమ ఇసుక రవాణా పట్టివేత

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా, శంకరపట్నం, సెప్టెంబర్ 5**



శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన సోమిడి తిరుపతి (తండ్రి: మల్లయ్య) ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా గద్దపాక వాగు నుండి అక్రమంగా ఇసుక తవ్వకాలు చేసి రవాణా చేస్తున్నాడని సమాచారం అందడంతో, శుక్రవారం (సెప్టెంబర్ 5) న కాచాపూర్ గ్రామ శివారులో కేశవపట్నం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో పోలీసులు ఇసుకతో నిండిన ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించబడుతుందని కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి హెచ్చరించారు.

# జీతాలు ఇవ్వకుంటే మేము ఎలా బ్రతకాలి

- మెడికల్ సూపరింటెండెంట్ ను ప్రశ్నించిన శ్యానిటేషన్ సిబ్బంది
- జీతాలు అందక హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు సమ్మె
- స్పందించని మెడికల్ సూపరింటెండెంట్

**జనసముద్రం న్యూస్, హుజూరాబాద్ , సెప్టెంబర్ 05**

తమకు ఆరు నెలలుగా జీతాలు అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడి విధిలేని పరిస్థితుల్లో హుజురాబాద్ సివిల్ హాస్పిటల్ లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఆస్పత్రి ముందు సమ్మెకు దిగారు. గత ఆరు నెలల నుండి తమకు జీతాలు ఇవ్వట్లేదని వర్కర్స్ ఆందోళన చేపట్టారు. ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకుంటే మేము ఏం తినాలి ఎలా బ్రతకాలి అని ప్రశ్నించారు. సెప్టెంబర్ 5వ తేదీ లోపు జీతాలు ఇవ్వకుంటే



సి.ఐ.టియు ఆధ్వర్యంలో సమ్మె చేపడతామని అని శుక్రవారం రోజు వెంటనే జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆన్లైన్ ద్వారా మెడికల్ సూపరింటెండెంట్ ఖాతాలో తమ జీతాలు జమైన సమాచారం ఉన్నదని అయిన తమ జీతాలు అధికారులు ఎందుకు విడుదల చేయడం లేదని వారు ప్రశ్నించారు. చాలి, చాలని జీతాలతో తాము ఉద్యోగాలు చేస్తున్నామని అయిన కూడా విడుదలైన తమ జీతాలు తమ ఖాతాల్లో ఎందుకు జమ చేయకుండా ఆలస్యం చేస్తున్నారని వారు అధికారులను ప్రశ్నించిన తమకు సమాధానం చెప్పే నాదుడు కరువయ్యారని వారు విమర్శించారు. తమ జీతాలను విడుదల చేయకుంటే సమ్మె ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.


# గణనాధుల మండపాలను సందర్శించిన తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.05) జనసముద్రం న్యూస్**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మారుతి నగర్ కాలనీ మరియు చెంగిచర్లలో నెలకొన్న గణనాధుల మండపాలను సందర్శించి,గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో డిసిపీ పద్మజ,ఎసిపి చక్రపాణి,మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కొత్త ప్రభాకర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,సుమన్ నాయక్,పద్మా రెడ్డ,సీసా వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టిల్ హార్ట్స్" సినిమా ప్రేక్షకులందరి మనసు గెలుచుకోవాలంటూ మూవీ టీమ్ కు బెస్ట్ విశెస్ అందించిన స్టార్ హీరో విజయ్ దేవరకొండ




మౌళి తనూజ్, శివానీ నాగరం హీరో హీరోయిన్లుగా నటించిన మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ రోజు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన ఈ సినిమా అన్ని కేంద్రాల నుంచి సూపర్ హిట్ టాక్ తో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా "లిటిల్ హార్ట్స్" సినిమాకు బెస్ట్ విశెస్ అందించారు స్టార్ హీరో విజయ్ దేవరకొండ. తనకు ఇష్టమైన టీమ్ ఈ చిత్రానికి పనిచేసిందని, "లిటిల్ హార్ట్స్" సినిమా ప్రేక్షకులందరి మనసు గెలుచుకోవాలని విజయ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు. త్వరలోనే "లిటిల్ హార్ట్స్" సినిమా చూస్తానని విజయ్ దేవరకొండ తెలిపారు.

"లిటిల్ హార్ట్స్" చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90%o% మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ రిలీజ్ చేశారు.

నటీనటులు – మౌళి తనూజ్, శివానీ నాగరం, రాజీవ్ కనకాల, ఎస్ ఎస్ కాంచి, అనిత చౌదరి, సత్య కృష్ణన్, తదితరులు

టెక్నికల్ టీమ్

రచన, దర్శకత్వం – సాయి మార్తండ్

ప్రొడ్యూసర్ – ఆదిత్య హాసన్

పీఆర్ఓ – జీఎస్ కే మీడియా (సురేష్ – శ్రీనివాస్)

మ్యూజిక్ – సింజిత్ యెర్రమల్లి

సినిమాటోగ్రఫీ – సూర్య బాలాజీ

ఎడిటర్ – శ్రీధర్ సొంపల్లి

ఆర్ట్ డైరెక్టర్ – దివ్య పవన్

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ – వినోద్ నాగుల, మురళి పున్న

## తమన్నా తొలి గురువు ఆయనే.. వెబ్‌సిరీస్‌తో అలరించనున్న కాంబో!



ఇంటర్నెట్ డెస్క్: సుదీర్ఘ ప్రస్థానమున్న హీరోయిన్లలో తమన్నా ఒకరు. 20 ఏళ్ల కెరీర్‌లో తొలిసారిగా తన గురువు గురించి మాట్లాడారు. ఆయనతో కలిసి తాజాగా ఓ వెబ్‌సిరీస్‌లోనూ నటించారామె. టీచర్స్ డే సందర్భంగా ఆ విశేషాలివీ..



నటనలో తమన్నాకు తొలి గురువు మరెవరో కాదు బాలీవుడ్ నటుడు నీరజ్ కబీ . తెలుగు సినిమా 'సీతారామం'లోనూ ఆయన నటించారు. తమన్నా, డయానా పెంటీ ప్రధాన పాత్రల్లో రూపొందిన వెబ్‌సిరీస్ 'డు యూ వనా పార్ట్‌నర్'లో నీరజ్ యాక్ట్ చేయడం విశేషం. నాటి రోజులు గుర్తుచేసుకుంటూ.. నీరజ్‌తో కలిసి నటించడంపై తమన్నా ఆనందం వ్యక్తం చేశారు. 13 ఏళ్ల వయసులో నీరజ్ వద్ద నటనలో శిక్షణ తీసుకున్నానని, ఆయన ఫీజు కూడా తీసుకోలేదని తెలిపారు. తనతో సహా 13 మంది ఆయన వద్ద శిక్షణ పొందామని, అందరూ చిత్ర పరిశ్రమలో ఉన్నారని చెప్పారు.

తమన్నా గురించి నీరజ్ మాట్లాడుతూ.. "అప్పట్లో వర్క్‌షాప్స్ నిర్వహించేవాళ్లం. తమన్నా సీరియస్‌గా వర్క్ చేసేది. ఆ కష్టమే ఆమెను ఈ స్థాయికి తీసుకొచ్చింది" అని కొనియాడారు. కొత్తగా వ్యాపారం ప్రారంభించిన ఇద్దరు స్నేహితురాళ్లు ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారన్న పాయింట్‌తో తెరకెక్కిన సిరీస్ 'డు యూ వనా పార్ట్‌నర్'. అర్చిత్ కుమార్, కాలిన్ సంయుక్తంగా తెరకెక్కించిన ఈ సిరీస్ సెప్టెంబరు 12 నుంచి ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ కానుంది.

## వేల ఫోన్ కాల్స్ వస్తున్నాయి.. రెస్టరంట్ మూసివేతపై క్లారిటీ ఇచ్చిన శిల్పా శెట్టి



తన 'బాస్టియన్' రెస్టరంట్‌ను మూసేస్తున్నట్లు శిల్పాశెట్టి ప్రకటించిన విషయం తెలిసిందే. ఫేమస్ రెస్టరంట్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించడంతో బుధవారం ఈ వార్త వైరల్‌గా మారింది. తాజాగా దీనిపై ఆమె క్లారిటీ ఇచ్చారు. తన ప్రకటన అనంతరం వేల మంది ఫోన్లు చేశారని తెలిపారు.

ముంబయిలోని బాంద్రాలో ఉన్న పెద్ద రెస్టరంట్‌లలో ఒకటైన 'బాస్టియన్'ను మూసివేస్తున్నట్లు శిల్పా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తాజాగా దీనిపై స్పష్టతనిచ్చారు. రెస్టరంట్‌పై ప్రజల ప్రేమ చూసి ఎంతో ఆనందంగా ఉందన్నారు. "నేను బాస్టియన్‌ను పూర్తిగా మూసివేయడం లేదని మీ అందరికీ హామీ ఇస్తున్నాను. ఈ రెస్టరంట్ మూతపడదు. మేం ఒక అధ్యాయాన్ని ముగించామంతే. కొత్తగా మీ ముందుకువస్తుంది. దక్షిణ భారతదేశంలో మంగుళూరు వంటకాలు మీకు రుచి చూపిస్తుంది. దీన్ని 'బాస్టియన్ బీచ్ క్లబ్' పేరుతో జుహులో తెరవనున్నాం. ఎన్ని బ్రాంచ్‌లు తెరిచినా ఈ బాంద్రాలోని రెస్టరంట్ మాత్రమే వాటికి మూలం. ఇది ఎప్పటికీ ప్రత్యేకమే. దీన్ని పూర్తిగా మూసివేస్తాం అనే ప్రచారంలో నిజం లేదు. అక్టోబర్‌లో దీన్ని మేం జుహులో ప్రారంభిస్తాం" అని క్లారిటీ ఇచ్చారు.

'ముంబయిలో 'బాస్టియన్' రెస్టరంట్‌కు మంచి పేరు ఉంది. దీన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. "బాస్టియన్' లెక్కలేనన్ని జ్ఞాపకాలను అందించింది. ఎన్నో మర్చిపోలేని క్షణాలను ఇచ్చింది. ఎన్నో ఆనందాలను పంచిన ఈ వేదిక ఇకపై మూతపడనుంది. చివరిసారిగా గురువారం వేడుక నిర్వహిస్తున్నాం" అని శిల్పా పేర్కొనడంతో ఈ విషయం వైరల్‌గా మారింది. నెట్టింట అనేక కథనాలు వెలువడ్డాయి. తాజాగా దీనిపై ఆమె క్లారిటీ ఇవ్వడంతో దీనికి ఫుల్‌స్టాప్ పడింది.

## ఉపాధ్యాయులకు సన్మానం



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ జ్ఞానదీప్ హైస్కూల్లో వినాయక చవితి పూజలు చేశారు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సీఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్సై రాహుల్ రెడ్డి గణపతి పూజలో పాల్గొని ఘనంగా పూజలు చేశారు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జ్ఞానదీప్ హై స్కూల్ చైర్మన్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ మరియు న్యారం స్వామి మరియు ఏవో గరుగుల పద్మావతి ఉపాధ్యాయులకు సీఐ ఎస్ ఐలకు శాలువలు కప్పి సన్మానం చేశారు గణపతి పూజలు ఘనంగా చేసుకొని సంబరాలు చేసుకున్నారు

## 'కాంతార: చాప్టర్1' కోసం రిషబ్ సాహసం..



కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' . 2022లో వచ్చిన 'కాంతార'కు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషబ్ స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలను రిషబ్ స్వయంగా చేశారని తెలిపారు.

"ఒక్క యాక్షన్ సన్నివేశంలో కూడా డూప్ ఉపయోగించలేదు. రిషబ్ రిస్క్ చేసి ఎన్నో స్టంట్స్ చేశారు. ఆయన కెరీర్‌లో ఇప్పటి వరకూ చేయని యాక్షన్ సన్నివేశాలను కూడా డూప్ లేకుండా చేశారు. కత్తి యుద్ధం, గుర్రపు స్వారీలతో పాటు యుద్ధ కళగా ప్రాచుర్యం పొందిన కలరిపయట్టులోనూ శిక్షణ తీసుకున్నారు. నేను ఇప్పటి వరకూ చాలా మంది నటులతో వర్క్ చేశాగానీ రిషబ్‌లాంటి హీరోను చూడలేదు. 'నేను నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని అనడు.. నేను బ్రతికి ఉన్నంత వరకూ దీన్ని చేస్తాను' అని చెబుతాడు. ఆయన ఎంతో మందికి స్ఫూర్తి" అంటూ స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ హీరో రిషబ్‌పై ప్రశంసలు కురిపించారు.

లిటిల్ హార్ట్స్.. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఎలా ఉంది?

'కాంతార' రూ. 16 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, రూ. 400ం కోట్లు వసూళ్లు చేయడం విశేషం. తొలిభాగం కథ ఎక్కడి నుంచి ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను 'కాంతార చాప్టర్ 1' లో చూపించనున్నారు. పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ప్రీక్వెల్‌లో ఎక్కువగా ఉండనున్నాయి. ముందుగా కన్నడలో విడుదలై హిట్‌గా నిలిచిన 'కాంతార'.. ఆ తర్వాత ఇతర భాషల్లో డబ్ అయిన సంగతి తెలిసిందే. 'కాంతార 2'ను ఒకేసారి అన్ని భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## ఆటపాటలతో సాంస్కృతి కార్యక్రమంలో అలరించిన విద్యార్థులు.

## ఆల్టిట్యూడ్ స్కూల్ కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు.

**జనసముద్రం న్యూస్ 05 సెప్టెంబర్ :**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఆల్టిట్యూడ్ స్కూల్ లో విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని స్కూల్ కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక విషయాలు విద్యార్థిని విద్యార్థులకు ఈ కార్యక్రమాల ద్వారా తెలియజేయడం జరుగుతుందని హిందూ ధర్మాన్ని ఆచరించడానికి సరైన వేదికగా నవరాత్రులు ఏర్పాటు చేశారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆటపాటలతో సాంస్కృతి కార్యక్రమంలో అలరించిన విద్యార్థులు స్కూల్ కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి స్కూల్ ఉపాధ్యాయులు సురేష్, కృష్ణ, కిషోర్, ఆశ, శ్వేత, సరిత, అనుష, లావణ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.





## ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుల ఫోరమ్ అధ్యక్షునిగా పన్నాల అంజిరెడ్డి

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**

హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఏఎంసీ చైర్మన్ల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుల ఫోరం అధ్యక్షునిగా కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి నియామకమయ్యారు, అన్నాల అంజిరెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సభ్యులకు మార్కెట్ కమిటీ చైర్మన్ లకు తాను రుణపడి ఉంటారని తనని నమ్మి, ఎన్నుకున్నందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రకటనలో పేర్కొన్నారు.




## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు 25 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం.



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**
**బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

తెలంగాణబ్రాహ్మణ సంక్షేమ పరిష త్ కు తక్షణ సహాయనిధులు 25 కోట్ల రూపాయ లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ఐటీ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు రామా వజ్జల. రవి కుమార్ శర్మ రాష్ట్ర కార్యదర్శి బి. రామా చార్యులు చెలియ జేశారు.

గత ప్రభుత్వంలో పైర వీలు చేసిన వారికి రుణాలు మంజూరు చేసినట్లు కాకుండా

అర్హు లైన బ్రాహ్మణ సమాజానికి ఆర్థిక సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని మధ్య తరగతికి చెందిన బ్రాహ్మ ణులు కోరుతు న్నారు.

మధ్యతరగతికి చెంది పూట గడవని బ్రాహ్మణ వర్గాలు అధికంగా ఉండగా వీళ్లకు అందాల్సిన ఆర్థిక సహాయం ఇందుకు విరుద్ధంగా కొందరు పైరవీకారులకు మేలు చేకూరేవిధంగా గతంలో పథకాలు రూపొందించ బడ్డాయనే సందేహాలను బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ద్వారా రుణాలు అందని అనేకమంది గతంలోని విమర్శలు చేశారు.

కనీసం ఇప్పుడైనా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నిధులు అర్హులైన అధిక శాతం బ్రాహ్మణులకు సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు బ్రాహ్మణ సంఘాలు విజ్ఞప్తి చేశాయి.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నిధులు సక్రమ పద్ధతిలో వినియోగం జరిగే విధంగా వెంటనే బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కార్యవర్గాన్ని అన్ని జిల్లాల బ్రాహ్మణ సంఘాలవారితో వెంటనే నియమించాలని బ్రాహ్మణ సమాజం రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది.

## విగ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో సదానిరంజన్ సిద్ధాంతికి ఘనంగా సన్మానం.





**జనసముద్రం న్యూస్ 05 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామం శ్రీ పశు పతినాథ్ స్వామి దేవస్థానం ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల కార్యక్రమాలలో పూజలు అత్యంత వైభవోపేతంగా ఘనంగా నిర్వహించినందుకు శ్రీ మాత సంఘం సభ్యులు మహర్షి సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. నవరాత్రి కార్యక్రమాల్లో హిందూ ధర్మం గురించి ప్రజలందరికీ చైతన్యపరిచే విధంగా ఉపన్యాసాలు వేద విషయాలు వివరించి హిందూ ధర్మాన్ని అందరూ తప్పకుండా ఆచరించాలని అప్పుడే ఆధ్యాత్మిక భావం పూర్తిస్థాయిలో అర్థమైతుందని వివరించారని నవరాత్రి ఉత్సవ సంఘ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సదానిరంజన్ సిద్ధాంతి శ్రీమాతా సంఘ సభ్యులు శ్రీ మహర్షి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తాం : యార్లగడ్డ

**గన్నవరం నియోజకవర్గం (జనసముద్రం,న్యూస్)**

గన్నవరం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం పాతపాడు శివారు మంగళాపురం గ్రామంలో గురువారం సాయంత్రం 52 మంది ఎస్టీ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండు సెంట్లు చొప్పున ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పందుల పెంపకంతో జీవనోపాధి పొందుతున్న 52 మంది పందుల పెంపకందార్లను వారు పెంచుతున్న జీవాలతో సహా అంటు వ్యాధులు నివారణ పేరుతో 2000 సంవత్సరం పాతపాడు శివారు మంగళాపురం గ్రామానికి తరలించారు. గత ప్రభుత్వంలో వీరికి స్థలాలు కేటాయించినప్పటికీ పట్టాలు ఇవ్వకుండా తాత్సారం చేస్తుండటంతో సమస్య ఎమ్మెల్యే యార్లగడ్డ దృష్టికి రావటంతో వెంటనే స్పందించిన ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి ఇళ్ల పట్టాలు మంజూరు చేయించారు. ఈ మేరకు గ్రామంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందచేసిన అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ ప్రస్తుతం వీరు ఉంటున్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించామని ఇందులో భాగంగా నూతన విద్యుత్ లైన్ల నిర్మాణం కోసం రూ 70 లక్షలు మంజూరు అయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఇతరత్రా సమస్యలను సత్వరమే పరిష్కారించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో 15 వేలమందికి ఇళ్ల పట్టాలు ఇస్తామన్న ఎన్నికల హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గన్నవరం నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తుండగా గన్నవరంలో ఇప్పటికే రెండు పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేయటాన్ని ఉదహరించారు. గన్నవరం నియోజకవర్గం లోని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు తాను చేస్తున్న ప్రయత్నానికి నియోజకవర్గ ప్రజలతోపాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారం ఉందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఏజెండాగా ముందుకు సాగుతున్నామని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టి కి తీసుకురావాలని యార్లగడ్డ సూచించారు. రూ. 28 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లు, సీసీ డ్రైన్ లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, తహసీల్దార్ సుగుణ, టీడీపీ నాయకులు గుజ్జర్లపూడి బాబురావు, కొండేటి వెంకటరత్నం, దూళిపాల దేవేందర్, కోటిరెడ్డి, కలతోటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఉత్సాహంగా ఓనమ్ పండుగ జరుపుకున్న విద్యార్థినులు



**జనసముద్రం,, జ్ఞానపురం, విశాఖపట్నం,సెప్టెంబర్5**

విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ఈరోజు ఓనం పండుగను జరుపుకున్నారు. .ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ దీపం వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 5న జరుపుకునే ఈ పండుగ చివరి రోజును తిరువోణం అంటారు. ఇది పంటకోత కాలం ప్రారంభం మరియు వర్షాకాలం ముగింపును సూచిస్తుంది. ఈ సందర్భంగా, కన్వీనర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి నేతృత్వంలోని గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ విద్యార్థులు వివిధ తాజా పువ్వులతో తయారు చేసిన క్లిష్టమైన పూల కార్పెట్ అయిన పూకలం యొక్క అందమైన పూల డిజైన్లను తయారు చేశారు. కళాశాలలో పూకలంపై ఒక పోటీ నిర్వహించబడింది మరియు విజేతలకు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు డాక్టర్ సిస్టర్ హేమ, డాక్టర్ ఎన్ నాగరాజు, విద్యార్థి కార్యవర్గ సభ్యులు సంజన, డింపుల్, మేఘన, కీర్తన, ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ నిమజ్జనోత్సవం మంజునాథ్ అసోసియేషన్ గౌరవ సభ్యులు సమావేశం

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణంలో శ్రీ శ్రీ గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా మంజునాథ్ అసోసియేషన్ గౌరవ సభ్యులు సమావేశమై పట్టణ ప్రజలకు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ గణేష్ మహారాజ్ ఆశీస్సులు, చల్లని చూపులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని కోరుకుంటున్నాం ఈ సమావేశంలో టి పి సి సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పోత్నక్ ప్రమోద్ కుమార్, వైన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీ దిడ్డికాడి నర్సింగ్ రావు, సీనియర్ జర్నలిస్ట్ శ్రీ సొల్లేటి గోవర్ధన చారి, మహాలక్ష్మి ధర్మశాల చైర్మన్ మంచి శ్రీ కంటి కృష్ణమూర్తి, మాజీ కౌన్సిలర్లు శ్రీ రాచమల్ల రమేష్, శ్రీ మంద జగదీష్, జిల్లా బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు శ్రీ కొత్త నరసింహస్వామి లు పాల్గొన్నారు.



## వినాయక నిమర్జనాలను పరిశీలించి..నిమజ్జనం సజావుగా చదివేటట్టు అధికారులకు ఆదేశం..



- పెద్ద చెరువు ఏర్పాటు చేసిన గణేష్ ఘాట్ ను సందర్శించిన :బిఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి..



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణంలో వివిధ వార్డుల, ప్రాంతాల నుండి వినాయక నిమజ్జనం చేసేందుకు పెద్ద ఎత్తున ఏర్పాటు పూర్తి చేశారు. పెద్దచెరువు వద్ద ఇటీవల నూతనంగా ఏర్పాటు చేయించిన గణేష్ ఘాట్ ను సందర్శించిన ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినాయక నిమర్జనాలను పరిశీలించి నిమర్జాలు సజావుగా జరిగే టట్లు చూడాలని రెవెన్యూ, మున్సిపల్,పోలీస్మరియు సంబందిత అధికారులకు సూచనలు చేసారు..

ఈ సందర్భంగా మాట్లాడుతూ గత అగస్ట్ 28న అధికారులతో సందర్శించడం జరిగిందని వారం రోజులలో పాటు ఒక ఘాట్ గా తయారుచేయడం జరిగిందని.

గతంలో ఒక గుంత తీసి దాంట్లో నిమర్జనాలు చెసే వారని..

నిమర్జనాలు సజావుగా జరిగే విదంగా రెండు భారి క్రేన్లు ఏర్పాటు చేయడం జరిగింది..

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, తాందూరు నరసింహ నరాల జంగయ్య పెంట ప్రవీణ్, లైక్ అహ్మద్, వెంకటరమణ, ఇలియాస్, గుర్రాల శ్రీనివాస్, దేవరుకొండ నరసింహ చారి ,ఉత్సవం కమిటీ అధ్యక్షు రత్నాపురం శ్రీశైలం ,రమేష్,చారి,రాజు,ప్రేమ,ప్రభుత్వ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం అత్తిరాలలో గిరి ప్రదక్షిణ స్వల్ప మార్పు



**రాజంపేట మండలం సెప్టెంబర్ 5 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని అత్తిరాల లో7, తేదీ ఆదివారం ఉదయం ఐదు గంటలకు గిరి ప్రదక్షిణ కార్యక్రమం మరియు గంగా హారతి(కేవలం కర్పూరం హారతి మాత్రమే) ఉంటుంది

ఈనెల 7వ తేదీన చంద్ర గ్రహణం ఉన్న కారణంగా సాయంత్రం జరగవలసిన గిరి ప్రదక్షిణ ఉదయం 5 గంటలకు చేయాలని గిరి ప్రదక్షిణ భక్త మండలి కమిటీ నిర్ణయం తీసుకుంది. కేవలం స్వామి వారి పటం తో మాత్రమే ప్రదక్షిణ ఉంటుంది (పల్లకి మరియు రథం తిప్పడం లేదు గమనించగలరు).

ఉదయం 9 గంటలకు గుడి మూసివేస్తారు కావున 7 గంటల లోపు గిరి ప్రదక్షిణ పూర్తి చేస్తాము ఉదయం గిరి ప్రదక్షిణ చేయడం ఎప్పుడో వచ్చే అద్రుష్టం కావున భక్తులు విరివిరిగా పాల్గొని స్వామి వారి కృపా కటాక్షములు పొందగలరు.

పురోహితులు మరియు పెద్దల సలహా సూచనల మేరకు ఈ నెల 7వ తేదీన గిరిప్రదక్షిణ సమయములో మార్పులు చేసిన విషయము అందరికి తెలియచేయ బడింది.గుర్తించగలరు.అక్టోబర్ నెల నుండి యధావిధిగా (సా,6,00గంటలకు) గంగాహారతి బీగిరిప్రదక్షిణ కార్యక్రమములు జరుగగలవని తెలియపరచుచున్నాము

## స్వామి మండపం వద్ద మహా అన్నదానం

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, సెప్టెంబర్ 05:**

ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలోని జగదాంబ సెంటర్ మెయిన్ రోడ్డు వద్ద గణేష్ అండ్ బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని పెద్దలు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని, స్వామివారి అన్నప్రసాద వితరణలో భాగమయ్యారు.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి అన్నప్రసాదాన్ని స్వీకరించేందుకుభక్తులుభారీసంఖ్యలోతరలివచ్చారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, నరేష్, వాసు, మల్లయ్య, శ్రీను, ప్రసాద్, నాగేశ్వరరావు, భక్తులు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనం లో పాల్గొన్న టీడీపీ మహిళా నాయకురాలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 05**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లో గురువారం గణేష్ నిమజ్జనం కార్యక్రమం డీజే పాటలతో, బాణాసంచా కాలుస్తూ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు పచ్చిపాలు అనురాధ పాల్గొని సందడి చేశారు. ఆమె తో పాటు పలువురు పట్టణ ప్రజలు, మహిళలు , చిన్నారులు కూడా నిమజ్జనం కార్యక్రమం లో పాల్గొన్నారు.



## 24/7 కార్యకర్తలకి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా ఇంచార్జ్ జగన్మోహన్ రాజు..!



- రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు తమ్ముళ్లు..!
- తెలుగు తమ్ముళ్లు కష్టాలు చెప్పుకోవడానికి తెలుగుదేశం ఆఫీస్ వద్దకు తండోపతండాలుగా రావడం..!

**రాజంపేట మండలం సెప్టెంబర్ 5 జన సముద్రం న్యూస్**

అన్నమయ్యజిల్లా రాజంపేట నియోజకవర్గం. రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందించి సన్మానించిన ఒంటిమిట్ట, వీరబల్లి, మరియు సుండుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు. అనంతరం చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ వారి వారి గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగినది. ఎవరికి ఏ కష్టం వచ్చినా 24/7 నేను అందుబాటులో ఉంటాను అంటూ కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో సుండుపల్లి, ఒంటిమిట్ట, వీరబల్లెకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండిపల్లి జయచంద్ర రెడ్డి మనవరాలు నామకరణం ఫంక్షన్ లో పాల్గొన్న మంత్రి సతీమణి హరితమ్మ, కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి





**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**

శుక్రవారం రోజు మధ్యాహ్నం పట్టణంలోనే పిఎల్ఆర్ క్యాండీ లో జరిగిన మండిపల్లి జయచంద్రారెడ్డి మనవరాలు ఉయ్యాల ఫంక్షన్ మరియు నామకరణ మహోత్సవ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని, ఆశీర్వదించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ మరియు కుమారుడు టిడిపి యువ నాయకుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి...

## నాణ్యమైన సేవలు అందించి వినియోగ దారుల మన్ననలను పొందాలి:శీకాంత్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం సెప్టెంబర్ 5**

నాణ్యమైన సేవలు అందించి వినియోగ దారుల మన్ననలను పొందాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.రాయచోటి పట్టణం లోని గాంధీ బజార్ లో కల్పన ఫ్యాన్సీ స్టోర్ ప్రక్కన శుక్రవారం నాడు ప్రొఫరైటర్ ఫర్హాన్ చే నూతనంగా ఏర్పాటు చేసిన ఎండి మొబైల్స్ షాప్ ప్రారంభంలోముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ల వినియోగం ఎంతో పెరిగిందని, ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు మరియు సేవలు అందించడమే వ్యాపార విజయానికి కీలకమన్నారు. ఎండి మొబైల్స్' కూడా అదే దిశగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని ఆయన ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షుడు నవాజ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్, టెలికాం కమిటీ సభ్యుడు అబుజర్ తదితరులు పాల్గొన్నారు



## వితంతుకు వరంగా మారిన ఫ్రీ ఫోర్

**(జన సముద్రం)( రాజుపాలెం)**

రాజుపాలెం మండలం నెమలిపురి గ్రామంలో ఎస్సీ కాలనీకి సంబంధించిన మొండితోక నాగేశ్వరమ్మ వితంతు పలనాడు జిల్లా గౌరవ కలెక్టర్ అరుణ్ బాబు పి4 ద్వారా ఇల్లు కట్టించాలి అని విన్నవించుకోగా జిల్లా యంత్రాంగం కలెక్టర్ సూచనలు మేరకు పల్నాడు జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ బండారు శివలింగం భూమి పూజ శంకుస్థాపన చేయటం జరిగినది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తనపల్లి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెన్నుపూస శ్రీనివాస రెడ్డి రాజుపాలెం హౌసింగ్ ఏఈ ఎం చంద్రశేఖర రావు బెల్లంకొండ హౌసింగ్ ఏఈ కురువెళ్ళ జోగారావు సూర్య గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రగడవరం గ్రామంలో గణేష్ ఉత్సవాలు ఊరేగింపు





**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 05**

ప్రకడవరం సెంటర్ దుర్గమ్మ కాలనీ యూత్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలందరూ కలిసి ఏర్పాటుచేసిన బాల గణేష్ ని 9 ఐదు రోజులు పూర్తి చేసుకొని మేళ తాళాలతో తీన్మార్ డప్పులతో పిల్లల కేరింతలతో అంగరంగ వైభవంగా స్వామివారి నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది

## చింతలపూడి నగర పంచాయతీ గ్రామంలో గణేష్ ఉత్సవాలు ఊరేగింపు

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 05**

కొప్పుల వారి వీధి ఆశ్రమం వీధి యూత్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలందరూ కలిసి ఏర్పాటుచేసిన బాల గణేష్ ని 9 ఐదు రోజులు పూర్తి చేసుకొని మేళ తాళాలతో తీన్మార్ డప్పులతో పిల్లల కేరింతలతో అంగరంగ వైభవంగా స్వామివారి నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది



## ఎమ్మార్పీఎస్ కు ఏం ఆర్ ట్రస్ట్ 75 కుర్చీల బహుకరణ.

**గన్నవరం నియోజకవర్గం (జనసముద్రం,న్యూస్)**

మొలుగుపాటి రామస్వామి ట్రస్ట్ (ఏం .ఆర్) వ్యవస్థాపక అధ్యక్షుడు మొలుగుపాటి .ఫ్రాన్సిస్ ఎమ్మార్పీఎస్ సభలు, సమావేశల అవసరం నిమిత్తం 75 కుర్చీలకు గాను ఉమ్మడి ఏం ఇ ఎఫ్ మాదిగ ఎంప్లాయిస్ పెడరేషన్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి తొమ్మంద్రు యువరాజు సమక్షంలో చెక్ ను ఎమ్మార్పీఎస్ నాయకులకు అందజేశారు .ఈ సందర్భంగా యువరాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ సామాజిక పింఛన్ ల పెంపుదలను ఉద్యమాల ద్వారా సాధించి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి దాతలు సహకరించడంఎంతో సంతోషదాయకమని అన్నారు.





ఈ సందర్భంగా ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మార్ ట్రస్ట్ అధినేత ఎం ఫ్రాన్సిస్ కి ఘనంగా సన్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ గన్నవరం నియోజకవర్గ బాధ్యులు మంద వేణు మాదిగ ఎమ్మెస్పీ గన్నవరం నియోజకవర్గ కో ఇన్చార్జ్ కొప్పుల కామేశ్వరరావు మాదిగ ఉంగుటూరు మండల ఎంఎస్పి ఇన్చార్జ్ పులపాక పాస్కల్ మాదిగ విజయవాడ రూరల్ మండలం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్పోరిటిగడ్డదేవదాసుమాదిగమరియుఉపాధ్యాయులైనాజి.నాగేశ్వరరావు,రమణ,చిట్టిబాబుతదితరులుపాల్గొన్నారు

## మాచర్ల లో ఘనంగా జరిగిన ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ క్యాంపు ముగింపు కార్యక్రమం

- బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కుట్టుమిషన్ ట్రైనింగ్ క్యాంప్
- ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 05**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ క్యాంప్ ముగింపు సందర్భంగా మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మదార్ సాహెబ్ చేతుల మీదుగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత రెండు నెలల నుంచి మహిళలకు ఈ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి,





వారికి శిక్షణ ఇచ్చి, కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికి కుట్టు మిషను అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్క మహిళ ఈ ట్రైనింగ్ ను పూర్తి చేసుకొని తన కాళ్లపై తను నిలబడి తన ఫ్యామిలీకి చేదోడు వాదోడుగా ఉంటూ జీవనం సాగించడానికి మంచి వెసులుబాటు కలుగుతుందని తెలియజేశారు.
ఈ ఉచిత కుట్టుమిషన్ కేంద్రాలలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, మాచర్ల నియోజకవర్గం బిజెపి కన్వీనర్ పోకూరి కాశీపతి, మాచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్, ప్రోగ్రాం ఇంచార్జ్లక్ష్మి,సిఓ.జ్యోతి మరియు ట్రైనింగ్ మహిళలు పాల్గొన్నారు.

## రోగులకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండ : యార్లగడ్డ

**గన్నవరం:నియోజకవర్గం (జనసముద్రం,న్యూస్)**

పేద రోగుల కు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. ఉంగుటూరు మండలం పెద్దవుటపల్లి గ్రామానికి చెందిన పామర్తి శ్రీనివాసరావుకు రూ. 2.50 లక్షలు, ఇదే మండలం పొట్టిపాడు గ్రామానికి చెందిన నిమ్మకూరు శ్రీలక్ష్మికి రూ. 2.50 లక్షలు, బాపులపాడు మండలం రేమల్లె గ్రామానికి చెందిన చల్లగుళ్ల లక్ష్మీ పెరుమాళ్లకు రూ. 2 లక్షలు, గన్నవరం మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన గోడెం సాంబశివరావుకు రూ. 2 లక్షలు చొప్పున ఎమ్మెల్యే యార్లగడ్డ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరయ్యాయి. గురువారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంజూరైన చెక్కులను రోగుల కుటుంబ సభ్యులకు యార్లగడ్డ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ పేద రోగులు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించినందుకు గాను కొత్తగా రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా



ప్రవేశపెడుతున్నామని, సత్వరమే ఈ పథకాన్ని అందుబాటులో తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ఈ పథకం అమల్లోకి వస్తే అందరికీ ఉచితంగా వైద్యం లభిస్తుందని యార్లగడ్డ తెలిపారు.

## గురువులు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ను సమర్థ వంతం గా అమలు చేస్తున్నాం
- తల్లికి వందనం ద్వారా పిల్లల విద్యా భారం ను తల్లి దండ్రులకు తగ్గిస్తున్నాం..
- ఉపాధ్యాయ పోస్టుల భర్తీ లో స్పోర్ట్ కేటా ను పెంచడం క్రీడా శాఖ మంత్రి గా ఆనందం గా ఉంది..
- విద్యార్థులను మంచి పౌరులు గా తీర్చి దిద్దడం లో ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది...
- అన్నమయ్య జిల్లా లో 56 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానం..
- .రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 05:**

కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ లో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు బాటలు వేస్తున్నదని గౌ. రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.
శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి లో అజయ్ రెసిడెన్సి నందు మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు..
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేమకూరి,డి ఈ ఓ సుబ్రమణ్యం,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..





ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విశ్వగురువులందరికీ అభినందనలు తెలిపారు. దేశం యొక్క భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషిస్తారన్నారు.
కూటమి ప్రభుత్వం విద్యా రంగం లో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టి వాటి అమలు దిశగా చర్యలు చేపడుతోందన్నారు. మెగా డీఎస్సీ నిర్వహణలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 16,347 పోస్టులు భర్తీ కి చర్యలు చేపట్టామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ పౌష్టికాహారాన్ని రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నామన్నారు.. ఉపాధ్యాయులు,విద్యార్థులకు విద్య తో పాటు నైతిక విలువలను కూడా నేర్పాలన్నారు.
దేశానికి అవసరమైన భావి భారత పౌరులను తీర్చి దిద్దడంలోఉపాధ్యాయులపాత్ర ఎంతో కీలకమన్నారు.
నేటి సమాజంలో జరుగుతున్న వింత పోకడల నుండి విద్యార్థులను మంచి మార్గంలో వెళ్లే విధంగా ఉన్నత స్థానాలకు మరియు అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా విద్యార్థులను ప్రోత్సహించే ముఖ్య బాధ్యత ఉపాధ్యాయుల పై కలదన్నారు.ఇలాంటి గొప్ప వృత్తి లో ఉన్న ఉపాధ్యాయులందరికీ మరో మారు గురుపూజోత్సవ శుభాకాంక్షలు అన్నారు.
ఉపాధ్యాయులు తమ ఉత్తమ ప్రవర్తనతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.మంచి సమాజాన్ని, గొప్ప భారత దేశాన్ని నిర్మించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. నేటి సమాజ పోకడలను దృష్టిలో పెట్టుకొని,ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు.
ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 56 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి వారిని దుశ్శాలువ, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సత్కరించారు.
మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు



## గణనాధుని సేవలో టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి.

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**

పట్టణం లోని వాసవి కళ్యాణ మండపం వీధిలో గల వినాయక మండపాన్ని సందర్శించి,ప్రత్యేక పూజలో పాల్గొన్న టీడీపీ యువ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" అనంతరం టిడిపి నాయకురాలు సుజాత ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ,భక్తులకు స్వయంగా అన్నం వడ్డించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి
ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలపూడి నూతన మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గా నియమితులైన చీదరాల దుర్గా పార్వతి మధు దంపతులు సమేతంగా, తమ అభిమాన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు,





జనసముద్రంన్యూస్,చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 05

ఈ సందర్భంగా నూతన చైర్పర్సన్ మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పగించిన కూటమి ప్రభుత్వానికి, రోషన్ కుమార్ కి, నాయకులకు, అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, నాకు అప్పగించిన బాధ్యతలు నిజాయితీగా నిర్వహిస్తానని చైర్మన్ చెప్పారు,

శాసనసభ్యులు మాట్లాడుతూ..

ముందుగా శుభాకాంక్షలు, అందర్నీ కలుపుకొని, మీ మీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు జాగ్రత్తగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు,

శాసనసభ్యులు వారి దంపతులు, ఏఎంసీ చైర్మన్ దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంప రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ.



కొయ్యూరు,జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 5

కొయ్యూరు మండలం,మంప రైతు సేవ కేంద్రంలో మంప మరియు బుదరాళ్ల గ్రామాల రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వర్తించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 192 మంది రైతులకు 12 టన్నుల యూరియా బస్తాలు ఒక్కొక్కటి రూ.270/- చొప్పున పంపిణీ చేయబడ్డాయి. రైతులు దళారుల వద్ద అధిక ధరలకు యూరియా కొనుగోలు చేయవద్దని, మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో కొయ్యురుసీఐబి.శ్రీనివాసరావు,మంపఎస్ఐ శంకరరావు, మంప వైస్ సర్పంచ్ గాంధీ,విహెచ్ఎ పి.ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ శివ రామరాజు,మాజీ సర్పంచ్ సత్తి బాబు, బుదరాళ్ల ఎంపీటీసీ మరియు సర్పంచ్ సంజీవరావు, బుదరాళ్ల వార్డ్ మెంబర్లు మరియు మంప గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శప్రాయుడు,,, సర్వేపల్లి రాధాకృష్ణన్ ఘన నివాళులు అర్పించిన చమర్తి



రాజంపేట మండలం సెప్టెంబర్ 5 జనసముద్రం న్యూస్

రాజంపేటబీ సర్వేపల్లి రాధాకృష్ణ గారు ఆదర్శప్రాయాలని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు నడిచి ఎంతోమందికి భవిష్యత్తును చూపిస్తూ ఆదర్శంగా నిలవాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు తెలియజేశారు. శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజంపేట టిడిపి కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత మనకి అంతటి స్థాయి గౌరవం ఇవ్వవలసిన వ్యక్తి గురువని, అలాంటి గురువులందరికి ఆదర్శప్రాయుడు సర్వేపల్లి రాధాకృష్ణ గారని, అందుకే ప్రతి గురువు ఆయనను ఆదర్శంగా తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆయన తెలియజేశారు.

## ద్వారకాతిరుమల లో ఘనంగా గణనాథుని ఊరేగింపు..





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
సెప్టెంబర్ 5 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారకాతిరుమల స్థానిక సంత మార్కెట్ పుట్ట సెంటర్ నందు గణపతి నవరాత్రులు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించి తొమ్మిది వ రోజు స్వామివారి ఊరేగింపు సందర్భంగా స్వామివారిని పురవీధుల్లో భక్తుల దర్శనార్థమై భారీ రథంపై భారీ ఫ్లవర్ డెకరేషన్తో అనేక పుష్పాల అలంకరణలతో ఎంతో సుందరంగా స్వామి వారి అంగరంగ వైభవంగా చిత్ర విచిత్ర వేషధారణలతో స్వామివారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రూపేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ వాణిజ్య సేల్ విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ ,జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజిబాబు , గ్రామ టిడిపి ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు రావు, జనసేన పార్టీ వీర మహిళ మానుబోలు అరుణ కుమారి , భీమరాజు విచ్చేసి స్వామివారి రథము దగ్గర కొబ్బరికాయ కొట్టి, అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాళ్లందరికీ కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించి, స్వామివారి ప్రసాదం అందజేసి ఊరేగింపు ప్రారంభించారు.స్వామివారు పురవీధుల్లో దర్శనమిస్తూ అనంతరం స్వామివారిని నిమజ్జనం చేశారు.

## శిదిలావస్థలో అంగన్వాడీ భవనాలు, కొత్త భవనాలు మంజూరు చేయాలని డిమాండ్



కొయ్యూరుజనసముద్రం న్యూజ్.తేది సెప్టెంబర్ 5

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీపరిధిలోగల మూలపేట, మర్రిపాలెం గ్రామంల్లోని అంగన్వాడీ భవనాలు శిదిలావస్థకు చేరుకున్నాయని,,గట్టిగా వర్షాలు కురిస్తే కూలిపోయే ప్రమాదం ఉందని పెసా కమిటీ ఉపాధ్యక్షులు దేపూరి రాజుబాబు ఆందోళన వ్యక్తం చేశారు.గత ఆరు,ఏడు సంవత్సరాలుగా ఈ భవనం శిదిలావస్థలో ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు.ఇటీవల కురిసిన వర్షాల తర్వాత అధికారులు భవనాలను పరిశీలించి,పిల్లలను ఇక్కడ ఉంచడం సురక్షితం కాదని,వేరే గృహాలను అద్దెకు తీసుకుని పిల్లలను తరలించాలని సూచించారు.అయితే మూలపేట,మర్రిపాలెం గ్రామంలో అద్దె ఇల్లులు దొరకడం కష్టమని,ఈ సమస్యను అధికారులు గమనించి కొత్త అంగన్వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని దేపూరి రాజుబాబు డిమాండ్ చేశారు.ఈ పరిస్థితి వలన పిల్లల భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని,వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కూడా కోరుతున్నారు.

## ప్రజల విఘ్నాలను తొలగించి సకల శుభాలను ప్రసాదించు ఘణనాయక.: సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5

ప్రజల విఘ్నాలను తొలగించి సకల శుభాలను ప్రసాదించమని టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ప్రార్థించారు.రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలని శివాజినగర్ లో కొలువుతీరిన ఘననాధుని పూజాకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు బాజా బజంత్రీల నడుమ ఘన స్వాగతం పలికారు.

పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజినగర్ వాసులు అందరు కలసి భక్తి శ్రద్ధలతో నవరాత్రులు పూజలు నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు

కుల మతాలకు అతీతంగా పండుగ వాతావరణం తలపించేలా వినాయక ఉత్సవాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ వారిని అభినందించారు. గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించు కోవాలని అయన కమిటీ వారికి సూచించారు.

## సామాన్య వ్యక్తిని ఒక శక్తిగా మార్చగలిగే సామర్థ్యం ఒక్క ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్నది: శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్



జనసముద్రం న్యూస్ సెప్టెంబరు 05
చింతలపూడి ప్రతినిధి

చింతలపూడి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వక్తలు మాట్లాడారు,

శాసనసభ్యులు వారు మాట్లాడుతూ...

ఉపాధ్యాయవిలువగురించి మరియు నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి ఒక నీతి కథ ద్వారా వివరించారు, ముఖ్యమంత్రివర్యులు విజన్ గురించి, విద్యా శాఖ మంత్రివర్యులు లోకేష్ బాబు ఆలోచనతో విద్యార్థులకు అందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ అద్భుత రీతిలో ఉందని కొనియాడారు,

సమాజంలో భాద్యత గల యువతను తయారు చేసే శిల్పులు ఉపాధ్యాయులని, వారిని ఎల్లపుడు గౌరవించాలని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులకూ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేసారు,

ఉపాధ్యాయ విలువల గురించి సందర్భాచితంగా ఉపాధ్యాయులు పాటిన పాటలు అలరించాయి,

ఈ కార్యక్రమం లో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు పాల్గొన్నారు

## టీచర్స్ డే సందర్భంగా టీచర్లకు ఘన సన్మానం డాక్టర్ ఆర్ శ్రీనివాస్




( జనసముద్రం) (రాజుపాలెం):

మండలం కోట నెమలిపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు బాల్రెడ్డి కోటారెడ్డి వెంకటరమణ డాక్టర్ ఆర్ శ్రీనివాస్గ్రామపెద్దలఆధ్వర్యంలోప్రధానోపాధ్యాయు లు ఉపాధ్యాయుల బృందం కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణజయంతిసందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన తర్వాత ముఖ్య అతిథి బాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందానికి ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియపరుస్తూ వారి సేవలను కొనియాడారు మరో అతిథి కోట రెడ్డి మాట్లాడుతూ తను ఈ పాఠశాలను అందు చదివినాను అని వారి గురువులు అని గుర్తు చేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలియపరచి విద్యార్థులను ఉద్దేశించి టీచర్లు చెప్పింది జాగ్రత్తగా విని ఆచరించాలని తెలియపరిచారు వెంకటరమణ మాట్లాడుతూ యోగా ధ్యానం యొక్క ప్రాముఖ్యత తెలియపరిచినారు ముఖ్యఅతిథి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చిత్తశుద్ధితో విద్యను బోధించి విద్యార్థులనుఉన్నతస్థితికితీసుకొచ్చేఉపాధ్యాయులంద రికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచినారు గ్రామంలోని మూడు పాఠశాలల యొక్క ప్రధాన ఉపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులందరినీ ఈ సందర్భంగా బాల్ రెడ్డి కోటా రెడ్డి వెంకటరమణ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరికీ దృశ్యాలతో మరియు పూలదండతో మెమొంటలతో ఘనంగా సత్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ హెడ్మాస్టర్ శైలజ మాట్లాడుతూ గ్రామ పెద్దలు అందరూ కలిసి పాఠశాలలో అందరు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేయడం మర్చిపోలేని మా బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని తెలియపరచి సన్మానం చేసిన పెద్దలందరికీ ధన్యవాదములు తెలియపరిచిన ఎంపీపీ ఎస్ అరుణకు మారి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా సేవలను గుర్తించి మమ్ములను గ్రామ పెద్దలు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి కలిసి మమ్ములను సన్మానించడం ఎంతో గర్వకారణంఅనిమాబాధ్యతలనుసరిగానిర్వహిస్తామని వారందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో ఈ క్రింది వారిని ఘనంగా సన్మానించడం జరిగిందిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ మరియు ఉపాధ్యాయులు అచ్చమ్మ సాంబయ్య ఆంజనేయులు శాంతి భవాని దేవి జయశ్రీ స్వరూప రాణిపెద్దమ్మాయి హనుమంతరావు నాగరాజకుమారి ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి బాలు కోటేశ్వరమ్మ కు సన్మానించడం జరిగింది

## ఒంటిమిట్ట టిడిపి మండల నాయకుల ఆగ్రహం - వైసీపీ నాయకుడు సుబ్బారెడ్డికి ఓపెన్ చాలెంజ్



ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 5,

ఒంటిమిట్ట మండలంలోని రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైయస్సార్సీపి నాయకుడు సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలు అనవసర ఆరోపణలతో నిండినవిగా ఉన్నాయని, ఆయన అబద్ధపు ప్రచారానికి తాము ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగబోమని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు జడ్పీటిసి ముద్దుకృష్ణారెడ్డిఎస్వి రమణ స్పష్టం చేశారు.

స్థానిక హరిత హెూటల్లో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ

గురువారంప్రెస్మీట్లో సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఒంటిమిట్ట మండలంలో 12 మంది సర్పంచుల చెక్ పవర్ రద్దు చేశారని, దీనిపై టిడిపి నాయకులు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై మండల టిడిపి నాయకులు తీవ్రంగా స్పందిస్తూ, ఇలాంటి అబద్ధపు మాటలు ప్రజలు ఇక భరించరని , తప్పు చేసిన వారి శిక్ష అనుభవించక తప్పదని, తప్పు చేశారు కాబట్టి చెక్ పవర్ రద్దు చేశారని హెచ్చరించారు.

**“రామాలయంలో ప్రమాణం చేస్తావా?” - టిడిపి సవాల్**

టిడిపి నాయకులు ఇరగంరెడ్డిసుబ్బారెడ్డిని నేరుగా సవాలు చేశారు.

“అయ్యా ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి నీ గురించి మండలంలో తెలియని వారు లేరు. నువ్వు ప్రతిరోజూ ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామిని ‘మా రాముడు డేంజర్ మోస్ట్’ అని సంబోధిస్తూ ఉంటావు. అయితే, సర్పంచుల రద్దులో టిడిపి ప్రమేయం ఉందని చెబుతున్నావు కాబట్టి, ఆ రామాలయ సమక్షంలో ప్రమాణం చేయగలవా? ప్రతినిత్యం వెళ్లే రామాలయ ప్రాంగణంలో ప్రజల ముందే నీ మాటలు నిజమని ధైర్యంగా ప్రమాణం చేయి” అని టిడిపి వర్గాలు ఘాటుగా ప్రశ్నించాయి.

**టిటిడి స్థలాల కబ్జా - అబ్బిరెడ్డి అంశం బహిర్గతం**

టిడిపి నాయకులు మరో సవాల్ విసిరారు.

“టిటిడి వారు స్థలాన్ని శుభ్రం చేస్తే, ఆ స్థలంపై అక్రమ కట్టడాలు కట్టింది ఎవరు? టీటీడీ ఆస్తులపై కబ్జా చేసినవారు ఎవరు? మామిడి అబ్బిరెడ్డి &%ఇతర వైసీపీ వర్గాలే ఈ అక్రమాలకు పాల్పడ్డారని ప్రజలకు తెలుసు. అలాంటి విషయాల్లో మీ పార్టీకి సంబంధం లేకుండా కూటమి నాయకులపై ఆరోపణలు చేయడం నీ అలవాటు. ఈ పద్ధతి కొనసాగితే జరిగే పరిణామాలు వేరుగా ఉంటాయి” అని మండిపడ్డారు.

**“రెండు పార్టీలు కలిసి అక్రమాలను తొలగిద్దాం” - టిడిపి సవాల్**

ఒంటిమిట్ట టిడిపి నాయకులు మరింత దూకుడుగా స్పందిస్తూ, సుబ్బారెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. “మా పార్టీ ఎప్పుడైనా అవినీతి లేదా అక్రమాలకు పాల్పడిందని నీకు నమ్మకం ఉంటే, ఒకసారి కలిసి కూర్చుదాం. మీ వైసీపీ తరఫున నలుగురు నాయకులు రండి, మా టిడిపి తరఫున మేము వస్తాం. ఎవరు ఎక్కడ భూకబ్జాలు చేశారో, ఎవరు అక్రమ కట్టడాలు కట్టారో స్వచ్ఛందంగా పరిశీలించి, ఇద్దరు కలిసి వాటిని తొలగిద్దాం. ఎవరైనా మా పార్టీ వ్యక్తులు కూడా అక్రమాలకు పాల్పడి ఉంటే, వారిని కూడా వెనుకాడకుండా తొలగిస్తాం. మీరు కూడా అదే ధైర్యం చూపగలరా? ప్రజల ముందే ఈ సవాల్ అంగీకరించండి” అని టిడిపి నాయకులు స్పష్టంగా ప్రకటించారు.

**అవాకులు-చవాకులు ఆపండి, నిజం మాట్లాడండి**

“ప్రజల దృష్టిని మళ్లించేందుకు అబద్ధపు ప్రచారం చేయడం మీకు అలవాటైపోయింది. కానీ ఇప్పుడు ప్రజలు మోసపోవడం లేదు. ఒంటిమిట్టలో జరుగుతున్న అవినీతి, భూకబ్జాలు, అక్రమ కట్టడాలు అన్నీ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతున్నాయో అందరికీ తెలుసు. ఆ నిజం బయటకు వచ్చే భయం మీలో ఉండటంతో ప్రతిపక్షాలపై మట్టి చల్లే ప్రయత్నం చేస్తున్నారు” అని మండల టిడిపి నాయకులు ధ్వజమెత్తారు.

**టిడిపి తుది హెచ్చరిక**

“ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు ఇక సహించము. ఒకవేళ ఈ విధంగానే అబద్ధపు ఆరోపణలు కొనసాగిస్తే, ప్రజల సమక్షంలో మీ అక్రమాలను ఒక్కొక్కటిగా బహిర్గతం చేస్తాము. భవిష్యత్తులో మీ వ్యాఖ్యలే మీకు అడ్డుకట్ట వేస్తాయి. మేము ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి ఉన్నాము” అని మండల టిడిపి నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సుంకేసుల భాష నల్లగొండు వెంకట సుబ్బారెడ్డి గజ్జల శ్రీనివాసులు రెడ్డి పత్తి శ్రీనివాసులు రోశయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పేద విద్యార్థికి నేను అండగా ఉంటాను ఎమ్మెల్యే మద్దిపాటి.



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5
ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల ప్రతినిధి.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నల్లజర్ల లో ని శశివిద్య సంస్థల స్కూల్ ప్రాంగణంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్ది పాటి వెంకటరాజు ఆధ్వర్యంలో శు క్రవారం నాడు టీచర్ డే వేడుకలు నిర్వహించారు. విశేషమైన సేవా కార్యక్రమం నిర్వహించారు తన జీతం మొత్తాన్ని వినియోగించి ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఉన్నత విద్య కోసం ముందుకు సాగుతున్నప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా లాప్ టాప్ల ,ట్యాబులు ఎంపీసీ ,బైపిసి,సిఈసీ, ప్రథమ స్థానం సాధించిన 6 మందికి ఎంపీసీ విభాగం ప్రథమ స్థానం1 బి ఆశాశ్రీ, ద్వితీయ స్థానం2 రమణ, 3ఎం చరణ్ సాయి పవన్ , బైపిసి విభాగంలో ప్రథమ స్థానం 4ఎం దుర్గాభవాని ,ద్వితీయ స్థానం 5 నీలిమ కుమారి, సీసీ ప్రథమ స్థానం 6 ఏ ఎమ్మి కారుణ్య,విద్యార్థులకు లాప్టాప్ల ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు ట్యాబ్లు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతుంది విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు సమాజానిక ి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దుకోవాలని నా ఆకాంక్షలు వారి కృషి ప్రతిభా ఎల్లప్పుడూ నాకు ప్రేరణగా ఉంటుంది ప్రతిభవంతులైన విద్యార్థులకు సహాయం చేయడం నా కర్తవ్యం గా భావిస్తున్నాను అని ప్రతి పేద విద్యార్థికి నేను అండగా ఉంటాను అని ఆయన హామీ ఇచ్చారు.

సుజనాత్మకతతోకూడుకున్న విద్యను అందించడంలో ఉపాధ్యాయులకి కీలక పాత్రని, అలా చదువుకునే నిరుపేద విద్యార్థి అయినా నేను ఆరు అంకెల జీతాన్ని తీసుకుని స్థాయికి ఎదిగానని అన్నారు.

ఈ కార్యక్రమంలో శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ ,ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ ,దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంద్రూ అనిల్, గోపాలపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొర్లపాటి రాము, ప్రతిభావంతులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,స్థానికకూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం




జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5
ఏలూరు జిల్లా ద్వారక తిరుమల ప్రతినిధి.

రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మార్చే ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం సంఘటితంగా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

శుక్రవారం ఎం.నాగులపల్లి లోని కూరగాయల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ షెడ్ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల మహాసభను ఆ సంఘం మండల అధ్యక్షులు బోయపాటి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచకంగా రైతు సంఘం జెండాను నందమూరి త్రినాథ్ ఎగరవేశారు. రైతు ఉద్యమ నేత అమరజీవి రుద్రరాజు సత్యనారాయణ రాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రైతాంగ సమస్యలు చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగించిందని విమర్శించారు. ప్రభుత్వాల విధానాలు ఫలితంగానే రైతుల వ్యవసాయం నష్టాల్లో ఉందని, ఫలితంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మార్చడం దుర్మార్గమని విమర్శించారు. రైతాంగం కోరుతున్న విధంగా మద్దతు ధరల గ్యారంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అప్పుల్లో ఉన్న రైతుల రుణాలు మాఫీ చేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ తాడిపూడి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని కోరారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువ త్రవ్వి వదిలేయడం ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. జాతీయ రహదారికి ఎం. నాగులపల్లి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. కూరగాయలు, కోకో, కొబ్బరి, ఆయిల్ పామ్, అరటి తదితర పంటల రైతాంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండలనాయకులుమానుకొండ వీర్రాజు, డివైఎఫ్ఐ మండలనాయకులుపోలుకొండనాగరాజుమాట్లాడు తూ రైతులు చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించారు.

రైతు సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక.

రైతు సంఘం ద్వారకాతిరుమల మండల అధ్యక్షులుగాబోయపాటి సత్యనారాయణ, కార్యదర్శిగా గుర్రం రాంబాబు, ఉపాధ్యక్షులుగా నందమూరి త్రినాథ్, జె. మంగమ్మ, సహాయ కార్యదర్శిగా తూంపాటి మురళీకృష్ణ, గుర్రం పాపారావు మరో 5గురు కమిటీ సభ్యులుగా నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

ఈ కార్యక్రమంలో తమ్మిన రవి, యాగంటి శ్రీనివాస్, భూక్య సోనీ, బి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎస్ ఎమ్ హాస్టల్స్ లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 05

జన్నారం మండల కేంద్రంలోని ఏ ఎస్ ఎమ్ హాస్టల్స్ లో టీచర్స్ డే వేడుకలు నిర్వహించారు ఎ ఎస్ ఎం హాస్టల్స్ చైర్మన్ సృజన్ కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అందరూ ఆమెని ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు ప్రతి ఒక్క విద్యార్థి చదువులో రాణించాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ఉన్నత చదువులు చదవాలి అని కోరిక ఉండి సరియైన స్థలం లేక చదవలేకపోతున్న విద్యార్థులకు ఏ ఎస్ ఎం హాస్టల్స్ ఎప్పుడు తోడుగా ఉంటాయి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మౌనిక, వార్డెన్స్



మహేశ్వరి,జనార్ధన్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
సెప్టెంబర్ 5 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ద్వారకాతిరుమల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలంలో ఉత్తమ ఉపాధ్యాయ సన్మానం ఏర్పాటు చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు మొగదడగల లక్ష్మీ రమణ శ్రీ శ్రీనివాస ఐడియల్ పబ్లిక్ స్కూల్ జూనియర్ డిగ్రీ కళాశాల లొ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పి ప్రభాకర్ రావు స్కూల్ అసిస్టెంట్ పంగిడిగూడెం, పి రాజేశ్వరమ్మ స్కూల్ అసిస్టెంట్ తిరుమల పాలెం, బి అపర్ణ జడ్పీహెచ్ఎస్ జి కొత్తపల్లి, ఆర్ .శిరీష ఎస్ జి టి గోపాలపురం ఎం పి పి స్కూల్ అందరికి శాలువా కప్పి సత్కరించి సర్టిఫికెట్లు మరియు మెమొంటోలను స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు . సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మమ్మల్ని గుర్తించి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు.

ఈకార్యక్రమంలోలైన్స్క్లబ్ అధ్యక్షులు, ఎం సత్యనారాయణ







పి వెంకట్రావు లైన్స్ క్లబ్ మెంబర్స్ ,స్కూల్ యాజమాన్యం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గంధం మల్లయ్య





జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 05:

ప్రతి అడుగులు మన ఉన్నతిని ఆకాంక్షిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు లక్ష్యంగా సేవ చేసే ప్రతి గురువుకి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసే ప్రతి అడుగు లో మన ఉన్నతిని ఆకాంక్షిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా ప్రతి గురువుకి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అని అన్నారు.

## చింతపల్లి లోతుగెడ్డ,కోరుకొండ ఆకస్మికంగా తనిఖీచేసిన జిల్లా వైద్య అధికారి విశ్వేస్వరనాయుడు(డాక్టర్)

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 05:



చింతపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లోతుగెడ్డ, కోరుకొండ మరియు ప్రాంతీయ ఆసుపత్రి చింతపల్లి ఆకస్మిక తనఖి నిర్వహించినట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. విశ్వేశ్వర నాయుడు తెలియజేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాల రోగులకు అందిస్తున్న వైద్య సేవల రికార్డులను పరిశీలించారు పి.హెచ్.సిలు మరియు ఎరియా ఆసుపత్రి చింతపల్లిలో జరుపుచున్న సుఖప్రసవాల గురించి వైద్యాధికారికి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులలో నమోదయిన మలేరియా కేసుల గూర్చి, అందిస్తున్న చికిత్సల గురించి వైద్యాధికారికి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎపిడమిక్ సీజన్లో వైద్య సిబ్బంది గ్రామస్థాయిలో సందర్శించి సకాలంలో రోగులను వైద్య సేవలు అందించవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఆసుపత్రులలో ఉన్న మందుల నిలువలను అన్ని వార్డులను తనిఖీ చేయడం జరిగింది. అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా వైద్యాధికారులకు ఆదేశించడం జరిగింది.

ఈ కార్యాక్రమంలో పి..హెచ్.సి వైద్యాధికారి డా. విశ్వేశ్వర నాయుడు, ఏరియా ఆసుపత్రి చింతపల్లి వైద్యాధికారులు, జిల్లా కార్యాలయ ఆరోగ్య విస్తరణ అధికారులు గుల్లేలి సింహాద్రి, యం సంజీవ్ పాత్రుడు, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, పి.హెచ్.సి పి. హెచ్ సిల సిబ్బంది పాల్గున్నారు.



## శ్రీ ముత్యాలమ్మ ఉత్సవాలు చింతలపూడిలో

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 05:

శ్రీ ముత్యాలమ్మ వారి ఉత్సవములు 5-9-2025 నుండి ప్రారంభమైనవి తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా ప్రతిరోజు పూజలు ఘనంగా జరిపి పదవరోజు 14-9-2025న వైభవంగా ఊరేగింపు కార్యక్రమం జరుగును ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్మెల్యే సొంగ రాసిన కుమార్ జనసేన మండల ప్రెసిడెంట్ చేదరాల మధుబాబు టౌన్ ప్రెసిడెంట్ తాటి అప్పారావు ఎక్స్ ఎంపిటిసి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఫెన్సింగ్ క్రీడాకారిణి ధరణి ని సత్కరించిన అమరనేని రమేష్ బాబు

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 05:



వీర్లపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కిలారు ధరణి శ్రీ జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ అమరనేని మనోజ్ తెలిపారు.

ఈ సందర్భంగా ధరణిశ్రీని ఏకత్వ పాఠశాల చైర్మన్ అమరనేని రమేష్ బాబు పుష్పగుచ్ఛ మిచ్చి సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా తిరిగి రావాలని అయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళాశాల ప్రిన్సిపల్ అమరనేని కార్తీక్, జ్యోతి, ఫిజికల్ డైరెక్టర్ గోగులమూడి విజయ్ కుమార్, విద్యార్థిని తల్లిదండ్రులు కిలారు వంశీకృష్ణ, పూజిత పాల్గొన్నారు

## సూర్యనగర్ కాలనీ ఘనంగా గణపతి ఉత్సవాలు



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(సెప్టెంబర్.05)జనసముద్రం న్యూస్

పోచారం మున్సిపల్ పరిధి అన్నోజిగూడ సూర్య నగర్ కాలనీలో ఘనంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించామని అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు.

లడ్డు వేలంపాటలో రూ.52000/- లకు శంకరన్న దక్కించుకున్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్,చందర్, యాదగిరి,రాకేష్,ఆంజనేయులు,మహేందర్ రెడ్డి,రాము, బాలకృష,సోమిరెడ్డి,సాయి,సోమిరెడ్డి,రవీందర్, సదానందం,అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## శ్రీరామ్ నగర్ కాలనీలో ఘనంగా ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 05: డిండి :**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీరామ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేశుని మంటపం వద్ద శుక్రవారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై సిహెచ్ బాలకృష్ణ విచ్చేసి ప్రారంభించారు.కమిటీ సభ్యులు ఎస్సై ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ వనస్థలిపురంలోని ప్రగ్మ,లాలిత్యం హాస్పిటల్స్ జిఎం కొండోజు శ్రీనివాసాచారి కుటుంబ సభ్యులకు

ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈకార్యక్రమంలో ఆలంపల్లి లక్ష్మీనారాయణ,ఏటీ కృష్ణ,





గడ్డమీది సాయి,కాసుల వెంకటేష్ చారి( గోల్డ్),కాసుల ద్రోణాచారి,నెల్లోజు రజనీకాంత్,నెమ్మూరి రవిశంకర్, రాఘవేంద్ర,సాయి, ప్రవీణ్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,రాఖీ గౌడ్,బన్నీ,వరుణ్, అమృత్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడిని దర్శించుకున్న పొట్టోల శ్యామ్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.05)జనసముద్రం న్యూస్:**

బీబీనగర్ గ్రామంలో నెలకొల్పిన మహావీర్ యూత్ వినాయక మండపని గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి యువకుడు మృతి





**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.05)జనసముద్రం న్యూస్:**

ఆలేరులో డాక్టర్ ప్రతాప్ రెడ్డికి చెందిన సూదా నర్సింగ్ హెూమ్ లో వైద్యం వికటించి యువకుడు మృతి.యాదగిరిగుట్ట మండలం కముటం గూడెం గ్రామానికి చెందిన ఏనుగుల ఉదయ్(45) ప్రవేటు పాఠశాలలో టీచర్.మృతుడికి భార్య కావేరి ఇద్దరు కూతుర్లు వున్నారు.ఉదయ్ కుటుంభానికి న్యాయం చేయాలని ఆస్పత్రి ముందు మృత దేహం త బంధువులు,ప్రజా సంఘాలు,వివిధ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఉదయ్ మృతిపై విచారణ చేస్తున్న ఆలేరు సీఐ యాలాద్రి.సుధా నర్సింగ్ హెూం ను సీజ్ చేయాలని,డాక్టర్ ప్రతాపరెడ్డి అరెస్టు చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జన ఉత్సవాలను స్థానికులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.మహిళల కోలాటం, యువతీయువకుల నృత్యాల నడుమ శోభాయాత్రను కన్నుల పండగగా నిర్వహించారు.

భక్తులు రంగులు చల్లుకుంటూ కులమతాలకు అతీతంగా నృత్యాలు చేస్తూ లంబోధరుడి ఊరేగింపులో ముందుకు సాగారు. భక్తి పారవశ్యంతో జైభోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు.మళ్లీ రావయ్య గణేశా.. అంటూ విగ్రహాలను చెరువులకు తరలించారు.

డప్పు చప్పుల్లతో కోలాహలంగా నిమజ్జన కార్యక్రమం కొనసాగింది.పలు విగ్రహాల వద్ద లడ్డూలు వేలం పాట నిర్వహించారు.ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా స్థానిక ఎస్సై మాలోతు సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని సాయికృష్ణ విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపల్ మైఖేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో వెలుగు నింపేది గురువులేనని, ఉపాధ్యాయులు అందించిన విజ్ఞానం సమాజ నిర్మాణానికి పునాది వంటిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండి అపర్ణ, స్రవంతి,భవాని,నాగమణి,అనిత,యాస్మిన్ సాయి చందు, మోహన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




H.O. Mobile : 9494184136

JANASAMUDRAM NEWS

Telugu Daily

RNI APTEL : 16151

Published by Rajeshwari Publications

www.janasamudram.com fb/janasamudram 9494184136

## కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కమిటీ సభ్యులకు నా తరపున పూర్తి

### సహకారం అందిస్తానని మాట ఇచ్చిన మైనంపల్లి హనుమంతరావు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 06**

ఈరోజు తేదీ 06/09/25అనగా సగర (ఉప్పర) సంఘం శ్రామిక నగర్ మౌలాలి 138 డివిజన్ లో గల సగర సంఘం కమిటీ బంధుమిత్రులు అందరు కలిసి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి మైనంపల్లి హనుమంతరావు నివాసంలో దూలపల్లి లో సగర సంఘం కమిటీ సభ్యులు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకై 20 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి GHMC నుంచి కేటాయించవలసిందిగా మెమొరండం ఇవ్వడం జరిగింది . సానుకూలంగా స్పందించి ప్రభుత్వ అధికారులను ఆదేశించడం జరిగింది . నా తరపున పూర్తి సహకారం అందిస్తానని గౌరవ మాజీ ఎమ్మెల్యే గారు హామీ ఇవ్వడం జరిగింది అలాగే గతంలో బీసీ బందు లో భాగంగా బీసీలకు సగర కులస్తులకు 13 మందికి 13 లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది గౌరవ మాజీ ఎమ్మెల్యే .

అలాగే సంఘం ఆఫీసులో రెండు లక్షలు రూపాయలు సొంత ఖర్చులతో బోరు వేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాకు పూర్తి సహకారం అందించిన కాంగ్రెసు నాయకులు సీనియర్ భరత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంద భాస్కర్ రిపోర్టర్ వెంకటేష్ అన్నగారు చంద్రకాంత్ సగర సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి ఆంజనేయులు సాగర ప్రధాన కార్యదర్శి క్యాసాన్ని వెంకటస్వామి సగర కోశాధికారి మోడల శ్రీనివాసగర కృష్ణ సగర సాయిలు సగర బుద్ధుడు సగర లక్ష్మీనారాయణ సగర వెంకటేష్ సగర శేఖర్ సగర గోవర్ధన్ సగర నరసింహ సగర నారాయణ సగర వేముల శ్రీనివాసగర టైల్స్ వెంకటేష్ నగర తదిరులు పాల్గొన్నా



## బారి వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ నియోజకవర్గం**

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 06**

ఉట్నూర్ మండలంలోనిశుక్రవారం వివిధ గ్రామాల్లోభారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరియు వంతెనలను పరిశీలిస్తూ ఎమ్మెల్యే పలు గ్రామాలలో పర్యటించారు.

ఉమాపతికుంట వెళ్ళు దారిని పరిశీలించారు.

అలాగే కన్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ జుగాదిరావు స్వగృహం ఉమాపతి కుంటలో పరామర్శించడం జరిగింది.

టక్కు గూడ పటేల్ అడ మల్లు కుటుంబాన్ని పరామర్శించారుఅలాగే వర్షానికి దెబ్బతిన్న పంటలకి నష్టపరిహారం అందుతుందని హామీ ఇచ్చారు.

అలాగే గ్రామస్తులతో మాట్లాడుతూ సమస్యలకు పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.

దానితో పాటు మండలం దంతనపల్లి గ్రామానికి చెందిననాగిరెడ్డిఅనారోగ్యంతోఇటీవల మరణించడం జరిగింది . విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించరూ.అనంతరం దంతన్ పల్లి లోని పాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.

నర్సాపూర్ జె గ్రామానికి వెళ్లే దారిని పరిశీలించి అలాగే నర్సాపూర్ జె వాగుపై ఐరన్ బ్రిడ్జి నిర్మించే విధంగా నిన్న తీర్యాని పర్యటనలో భాగంగా ఐరన్ బ్రిడ్జిలను నర్సాపూర్ జె వాగుపై నిర్మించి ఆయా గ్రామాల ఇబ్బందులను దూరం చేసే విధంగా కృషి చేస్తాననిఎమ్మెల్యే అన్నారు.

సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి త్వరగా బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేషన్ ని చేయగలరని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శనివారం,సెప్టెంబర్ 06.2025

## అత్యాధునిక వైద్య సేవలు క్లిష్టమైన ఆపరేషన్లు అందిస్తున్న పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి - సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్





**జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 5 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**
గోపయ్య పల్లి గ్రామానికి చెందిన దుర్గం మహేందర్ అనే ప్లంబర్ కార్మికుడు ప్లంబింగ్ పని చేస్తూ కట్టర్ వల్ల అతని ఎడమ పాదం తెగిపోయి లోపల నరాలు కూడా తెగి మొత్తం పాదం నుజ్జు నుజ్జు అవడం జరిగింది. వెంటనే అతనిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది.
ఇలాంటి గాయం చాలా జటిలము శస్త్ర చికిత్స చేయడం కూడా చాలా రిస్క్ తో కూడుకున్నది. అయినప్పటికి ఎముకల వైద్య నిపుణులు అయినా డా. కె. శ్రీనివాస్ రెడ్డి త్వరగా స్పందించి ఆ పేషెంట్ కు తెగిన నరాలను అతికించి, విరిగిన ఎముకలను కూడా అతికించడం జరిగింది. ఇలాంటి అరుదైన కష్టమైన ఆపరేషను మన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం జరిగింది.
కావున పెద్దపల్లి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవలనువినియోగించుకోవాలి అని అస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ తెలిపారు అలాగే అరుదైన శస్త్ర చికిత్స చేసిన డా. కె. శ్రీనివాస్ రెడ్డి , డా. కృష్ణ వేణిల వైద్య బృందాన్ని అభినందించడము జరిగింది. అలాగే ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్. విజయరమణ రావు కూడా వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని తెలిపారు.

## వినాయకుడిని నిమజ్జనానికి బయలుదేరినా సాయి గణేష్ ఉత్సవ కమిటీ హుజూర్నగర్



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5:**
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవికుమార్ ఈరోజు 21వ వార్డు లో సాయి గణేష్ ఉత్సవం కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరి ఉన్న గణములకు అధిపతి అయిన గణపయ్య నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మేళ తాళా ల తో ఘనంగా సాయి ప్రభాత్ నగర్ నుండి వినాయకుడిని ఊరేగింపుగా నిమజ్జనానికి వెళ్లారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గజ్జి ప్రభాకర్ విజయలక్ష్మిదోసపాటి నరసింహమూర్తి శోభారాణి ఎల్లావుల రాము దుర్గ ఆకుల రాంబాబు హేమ వాణి కామిశెట్టి స్వామి కళావతి సింగం సైదులు పద్మ సయ్యద్ హుస్సేన్ బి ఎల్లావుల రాములమ్మకటికం వెంకటేష్ నాగమణి గజ్జి శ్రీధర్ రాగిణి వెంకటరెడ్డి సదాలక్ష్మి ఎల్లావుల మమత సాత్విక దేశ బోయిన శ్రీదేవి స్వాతి జీవన్ సైనా సైదా ఎల్లావుల మనోజ్ఞ ఎల్లావుల లింగరాజు పవన్ ఆకుల శర్విన్ పోతుగంటి వెంకన్న శైలజ తదితరులు పాల్గొన్నారు

## వెంకటాపురంలో క్రికెట్ టోర్నమెంట్‌కు ఆక్షన్ సందడి: స్థానిక ఆటగాళ్ల ఎంపిక



**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, సెప్టెంబర్ 05:**
వెంకటాపురం మండలంలో రాబోయే క్రికెట్ టోర్నమెంట్ కోసం స్థానిక యూత్ క్రీడా సంఘం ఆధ్వర్యంలో ఆక్షన్ ఘనంగా నిర్వహించబడింది. వెంకటాపురం మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన ఆటగాళ్లను ఆక్షన్ ద్వారా జట్లు కొనుగోలు చేశాయి, ఇది స్థానిక క్రీడాభిమానులలో ఉత్సాహాన్ని రేకెత్తించింది.
ఈ ఆక్షన్ వెంకటాపురం క్యాఫెడ్ హాల్లో జరిగింది, ఇందులో 12 జట్ల కోసం మొత్తం 132 మంది ఆటగాళ్లను ఎంపిక చేశారు. స్థానిక వ్యాపారవేత్తలు, క్రీడా ప్రముఖులు మరియు గ్రామ పెద్దలు ఈ ఆక్షన్‌లో పాల్గొని, ఆటగాళ్లను ఎంచుకున్నారు. ఈ ఆక్షన్ ద్వారా స్థానిక యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే అవకాశం కలిగింది.
ఈ టోర్నమెంట్ గ్రామీణ క్రికెట్‌కు కొత్త ఊపిరి పోస్తుందని ఆశిస్తున్నాము, అని నిర్వాహకులు తెలిపారు. వెంకటాపురం చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన ఆటగాళ్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఉత్సాహంగా ఉన్నారు.
ఈఆక్షన్ ప్రక్రియ టోర్నమెంట్‌కు మరింత ఉత్తేజాన్ని జోడించింది, స్థానిక ప్రేక్షకులు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టోర్నమెంట్ సెప్టెంబర్ 20 నుండి లో కాఫీడ్ గ్రౌండ్ లో జరగనుంది. ఈ కార్యక్రమం స్థానిక క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాక, గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ ఆటను ప్రోత్సహించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుంది.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 05: డిండి :**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రానికి చెందిన నర్సమ్మ ఇటీవల మరణించడం జరిగింది. డిండి గ్రామంలో ఎవరు మరణించినా,కులమత బేధం లేకుండా గత కొంతకాలంగా మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తూ,23 మందితో ఏర్పాటైన డిండి యువత చేయూత టీం సభ్యులు శుక్రవారం నర్సమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి,10,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.
ఈ కార్యక్రమంలో చేయూత టీం సభ్యులు ఆమనగంటి కృష్ణ,బాదమోని శ్రీనివాస్ గౌడ్,బొల్లె శైలేష్, ఖయ్యూం పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు బిజెపి ప్రవాస్ యోజన కార్యక్రమం - ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(సెప్టెంబర్.05)జనసముద్రం న్యూస్**
యాదగిరి గుట్ట మండల పరిధిలోని బాహుపేట గ్రామంలో (పల్లె పల్లెకు )బీజేపీ ప్రవాస్ యోజన కార్యక్రమం బూత్ అధ్యక్షుడు పంజాల గోవర్ధన్ అధ్యక్షతన రైతులతో కలిసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు.
వారు రైతుల సమస్యలు పసల్ భీమా గురించి కేంద్ర ప్రభుత్వం పథకాలు గురించి వివరించారు.అలాగే రేషన్‌షాపులు,వినాయకునిమండపాలుసందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురీ.అచ్చయ్య,మండల పార్టీ అధ్యక్షులు గుంటిపల్లి మహేశ్వరి,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుంటిపల్లి సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి దేవరకొండ నారాయణ,మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి రమేష్,సీనియరు నాయకులు పోశెట్టి సంతోష్,మహేష్,భాస్కర్,రాజు,బీబీనగర్ మాజీఅధ్యక్షుడుస్వామిగౌడ్,ఎనుగుమల్లారెడ్డి,చెన్నూరు మధు,నాగేష్,సీనియర్ నాయకులు,మండల నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంత వైద్యశాలని ప్రారంభించిన



- చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలని ప్రారంభించిన : ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల అత్యధిక వైద్య సదుపాయాలతో, ఆధునిక టెక్నాలజీ కలిగిన పరికరాలతో, మంచి వైద్య నైపుణ్యం కలిగిన దంత వైద్యులు డాక్టర్ సుమంత్ కన్న మంగళంపల్లి ఆధ్వర్యంలో నూతన హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలని మహబూబాబాద్ జిల్లాకి చెందిన ప్రముఖులు ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ భూక్య ఉమా మురళి నాయక్, డిఎస్ఎఫ్ఐ జాతీయ నాయకులు డాక్టర్ వివేక్, ప్రముఖ చిత్రకారుడు మంగళంపల్లి వెంకన్న, టిఆర్ఎస్ యువ నాయకులు యాళ్ల మురలీధర్ రెడ్డి, ఐఎంఏ ప్రెసిడెంట్ బానోత్ నెహ్రూ రాథోడ్, టీఎన్జీవో ప్రెసిడెంట్ వడ్డేబోయిన శ్రీనివాస్, ప్రముఖ వైద్య బృందం, బంధుమిత్రులు ఆప్తులు పాల్గొని హాస్పిటల్ ని ఘనంగా ప్రారంభించారు.
చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలలో రూట్ కెనాల్ ట్రీట్మెంట్ ద్వారా దంతాలను సరిచేసి క్యాప్స్ వేయబడును. అదేవిధంగా పంటి రంగు గల సిమెంట్ ఫీలింగ్ చేయబడును. మెటల్ సెరామిక్, జిర్కోనియా ఫిక్స్ పళ్ళ బ్రిడ్జెస్ అమర్చబడును. ఊగుతున్న పళ్ళను, పుచ్చిపోయిన పళ్ళను, జ్ఞాన దంతాలను నొప్పి తెలియకుండా తీయబడును, చిన్నపిల్లలకు కౌన్సిలింగ్ మరియు ట్రీట్మెంట్ ఇచ్చి వారికి అత్యధిక సౌకర్యాలతో వైద్యం చేయబడును. పళ్ళు లేని వారికి ఇంప్లాంట్ పద్ధతిలో పళ్ళు అమర్చబడును, తీసి పెట్టుకునే పళ్ళ సెట్టు మా ప్రత్యేకత. పొగాకు, పాన్, గుట్కా, వంటి పళ్లకు స్కేలింగ్ ట్రీట్మెంట్ మరియు క్లీనింగ్ చేసి, ఫ్లోరోసిస్ వల్ల రంగు మారిన దంతాలను బ్లీచింగ్ చేస్తాం. మరియు ఎత్తు పళ్ళు వంకర పళ్ళు మరియు సందుపళ్లకు అత్యధిక పద్ధతిలో అతి తక్కువ సమయంలో, అతి తక్కువ ధరలో అమర్చి చిరునవ్వు మెరిసే విధంగా మా హాస్పటల్ నందు చేస్తాం అని వైద్యులు సుమంత్ కన్నా మంగళంపల్లి తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఇన్ని దంత వైద్యశాలలు ఉన్న చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల ప్రారంభం మహబూబాబాద్ జిల్లా వాసులకు ఎంతో శుభప్రదంగా, ఉపయోగపడుతుంద భావిస్తున్న. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సుమంత్ మంగళపల్లి ప్రారంభించే ఈ చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల దినదిన అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం.
ఈ చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బానోత్ నెహ్రూ రాథోడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ భూక్య ఉమా మురళి నాయక్, డిఎస్ఎఫ్ఐ జాతీయ నాయకులు డాక్టర్ వివేక్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వడ్డే బోయిన శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, యువ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, ప్రముఖ వైద్యులు చిర్ర రమేష్, జిల్లా యువ నాయకులు యాళ్ల మురళీధర్ రెడ్డి, మంగళపల్లి రాజకుమార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కాలేరు సత్యనారాయణ, డాక్టర్ జగదీష్, డాక్టర్ వినీల్ రెడ్డి, ప్రముఖ చిత్రకారుడు మంగళపల్లి కన్నా, మంగళంపల్లి సూరమ్మ, డాక్టర్ సందీప్తి, జూలకంటి సీతారాం రెడ్డి, బానోత్ సిద్దు నాయక్, మహమ్మద్ ఖలీల్, పుచ్చకాయల రామకృష్ణ, స్నేహితులు బంధుమిత్రులు తదితరులు పాల్గొని హాస్పిటల్ ప్రారంభించారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram